ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం ★★ TELEPHONE: 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు.పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15 00
ఆరు మాసాలకు	22-50	30 00
సంవత్సరానికి	45 00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా నెం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121385

ఆంధ్రజ్యోతి
పవిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు: 64 వెల: 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 188 | విజయవాడ, జనవరి 10, 1970 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

గుంటూరు జిల్లాలో ధాన్యం లెవీ వసూళ్ళ రద్దుకు నిర్ణయం

సిఏల్ సప్లయిల మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రకటన

"విజయవాడ మహానగరం కాబోతున్నదని గవర్నరుగారు అన్నారని మన మునిసిపాలిటీ వారు ఇప్పట్నుంచి ఇళ్ళ పన్నులు వగైరా పెంచరుకదా కొంప తీసి—"

విదేశాలనుంచి కానుకగా లభించిన వస్తువుల దుర్వినియోగ నివారణకు చర్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జనవరి 9— గుంటూరు జిల్లాలో ఉత్పత్తిదారుల నుంచి వరి ధాన్యం లెవీ వసూళ్ళను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు పౌర సరఫరాల మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో, ఇప్పటికే ఎంతో తెలిసిన విషయమే. ఇప్పుడు ఈ జిల్లాలకు కూడా వర్తింపచేస్తున్నామని మంత్రి తెలిపారు.

విదేశాల నుంచి బహుమతిగా వచ్చే వస్తువుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, ఏ వీలు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, అవసరమైతే ఇటి వంటి సదుద్దేశాలకు కూడా వినియోగించేందుకు ఆలోచిస్తున్నామని మంత్రి తెలిపారు.

చంద్రమండలానికి అపోలో 13 ప్రయోగం వాయిదా

న్యూయార్క్, జనవరి 9 — అపోలో 13 ఉపగ్రహ యాత్రలను వాయిదా వేసినట్టు "నాసా" విన్నవించింది.

చంద్రమండలంపై ఎక్కడ దిగాలన్న విషయమై మరికొంత పరిశోధించవలసిన అవసరం వున్నందున ఈ ప్రయోగాలను వాయిదా వేసినట్టు ఆ సంస్థ ప్రకటించింది.

అసలు కార్యక్రమం ప్రకారం మార్చి 12 వ తేదీన అపోలో-13 ప్రయోగం జరగవలసివుంది కాని, ఇప్పుడు దానిని ఏప్రిల్ 11 వ తేదీకి వాయిదా వేశారు.

అలాగే జూలై 11 న జరగవలసిన అపోలో-14 ప్రయోగం తేదీని ఆ తర్వాత ప్రకటిస్తారు.

ఈ ప్రయోగాలను వాయిదావేయడం వల్ల అంతరిక్షానికి యాత్రికుల్ని పంపడానికి మరికొంత అవకాశం కలుగుతుందని కూడా "నాసా" తెలియజేసింది.

కలిపాంగ్‌లో పెద్దఎత్తున అల్లర్లు

శాంతిభద్రతల పరిరక్షణకు సైన్యం రాక

కలకత్తా జనవరి 9— పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం డార్జిలింగ్ జిల్లాలో సైనిక దళాలను కీలకమైన ప్రాంతాలలో మోహరించారు. సిలిగురి, కాలిపాంగ్ పట్టణాలలో పౌర, సైనికాధికారుల సంయుక్త కంట్రోల్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.

డార్జిలింగ్ జిల్లా కాలిపాంగ్ పట్టణంలో తీవ్రంగా అల్లర్లు జరగడంతో నేడు సైన్యాన్ని పిలిపించారు.

డార్జిలింగ్ జిల్లాలో పిక్కు ప్రాంతాలలో నిషేధాజ్ఞలు అమలు పరిచారు. పశ్చిమ బెంగాల్ హోం శాఖ మంత్రి జ్యోతిబసు సిలిగురి పట్టణంలో మేము ఎక్కడ ఎరి అయితే కాలిపాంగ్‌లో దాదాపు అదు

నియంతగా ఫతేసింగ్ నియామకం

అకాలీదళ్ నియామకం రద్దు

అమృతసర్, జనవరి 9— శిరోమణి అకాలీదళ్ వర్కింగ్ కమిటీ మేనేజర్ నియమాన్ని రద్దు చేసి సంస్థ కాంగ్రెస్ "నియంతగా" నియమించింది.

మొత్తం ఎడిషనుకు ఎడిటర్‌లో పరిపాలన చేయాలని ఉద్యమానికి నాయకత్వం వహించవలసిందిగా సంస్థ కాంగ్రెస్ శిరోమణి అకాలీదళ్ వర్కింగ్ కమిటీ కోరింది.

పార్టీ మెంబర్ జానపదపత్రికలు రాజీనామా పత్రాలను సంస్థ కాంగ్రెస్‌కు పంపవలసిందిగా కూడా అడిగినట్లు తెలిసింది.

"తెలంగాణా నాయకులు విభేదాలను విస్మరించాలి"

ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— తెలంగాణా నాయకులందరూ తమ విభేదాలను విస్మరించి, ఎత్తైన తెలంగాణా రాష్ట్ర పోరాటం నిమిత్త నాయకత్వాన్ని పంతరించవలసి జేయాలని ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. నరసింగరావు విజ్ఞప్తి చేశారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన, రేపు ప్రారంభమయే రెండు రోజుల సమావేశం ఆందోళనతో క్రియాశీలక వాతావరణం నెలకొల్పగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

"ఈ సమావేశం ఆయా రాజకీయ పక్షాలకు తమ వైఖరిని పునరాలోచించుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

పెట్రోలియం ఉత్పత్తులలో స్వయం సమృద్ధి

న్యూఢిల్లీ జనవరి 9— కిరోసిన్ మినహా మిగిలిన పెట్రోలియం ఉత్పత్తులలో ఇండియా దాదాపు స్వయంసమృద్ధి సాధించినట్టు హైస్పీడ్ డీజిల్ ఆయిల్ మరికొన్ని ఉత్పత్తులను అప్పుడప్పుడు విదేశాలకు ఎగుమతి కూడా చేస్తున్నామని.

బస్సు ప్రమాదంలో 21 మంది దుర్మరణం

బెర్హంపూర్ (ప్రతిని) జనవరి 9. నిన్న ఇక్కడ ఒక లారీతో బస్సు ఢీకొనగా జరిగిన ప్రమాదంలో 21 మంది దుర్మరణం పాలైనారు.

ఆల్కహాల్ తీసికొని వెళుతున్న లారీ నిన్నటికొని పూర్తిగా నగ్నమైంది.

దుకాణాలను అంటి మూతబడివున్నాయి. కొనోదిపడుతుండిన ప్రదర్శకులు కిరోసిన్. ఉద్యోగస్తులు కార్యాలయంపై దాడి చేశారు.

సిలిగురి అలర ప్రభావంతో కాలిపాంగ్‌లో అల్లరి చెలరేగినట్లు తెలుస్తున్నది.

అర్బెయాంగ్ పట్టణంలో హరాళ్ జరిగింది

కేరళ అసెంబ్లీలో గవర్నరు ప్రసంగం సందర్భంలో గందరగోళం

పెద్దపెట్టున మాకుమ్మడిగా మార్క్సిస్టు సభ్యుల చర్యపట్ల ముఖ్యమంత్రి విమర్శ

తిరువనంతపురం, జనవరి 9— నేటి సాయంత్రం కేరళ అసెంబ్లీ గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైంది అయితే, ఎస్. ఎస్. పి., కె ఎస్. పి మద్దతుతో ప్రతిపక్ష మార్క్సిస్టులు ఒకేసారిగా ప్రసంగం జరిగిన ఆరు నిమిషాలలో మోతలుచేయడంతో గవర్నర్ ప్రసంగంలో ఒక్క మాట కూడా వినిపించలేదు.

గవర్నర్ ప్రసంగించడానికి లేవగానే మార్క్సిస్టు సభ్యులు పిలికూతలు కూతలు, అరుపులు మొగించారు.

అచ్చువేయబడిన ప్రసంగ పాఠాన్ని గవర్నర్ పూర్తిగా చదువుతున్నంతసేపు వారు అరుపులు వున్నారు. ప్రసంగంలో ఒక్కముక్క కూడా వినిపించనేలేదు

"సమస్తే" అంటూ గవర్నర్ తమ ప్రసంగాన్ని ముగించారు.

పరిమంది గవర్నర్ ముఖ్యమంత్రి దాకా స్పీకర్‌తో సహా అయిదుగురు పోడాలు వుండగా "ప్రజా ప్రాముఖ్యంహత్యగావించబడిపోతిరిగి వెళ్ళిపో" "ఇన్కిలాబ్ జిందాబాద్" "ప్రభుత్వం రద్దుచేయాలి" అంటూ అరుపులు చేశారు.

శ్రీ సంబూద్రిపాద్ నాయకత్వంలో మార్క్సిస్టులు అయిదుగురు వచ్చి ఏమేమో అడిగినట్టు పెకపేరియట్ ప్రధాన ద్వారం మంచి మెయిన్ రోడ్డువరకు ఊరేగింపు జరిపారు.

అయితే అందులో పోలీసులు జోక్యం చేసుకోలేదు

తులసి కొండలలో నక్సలైట్ మృతి

హైదరాబాద్ జనవరి 9— శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం సబ్ డివిజన్‌లో తులసి కొండల ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు జరిగిన సంఘర్షణలో గిరిజన నక్సలైట్ మరణించాడు.

ఈ ప్రాంతంలో ఏర్పాటైన తర్వాతలో పనిచేస్తోన్న పోలీసులపై 60 మంది సాయుధ నక్సలైట్లు కాల్పులు జరిపారు. పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు.



కుమ్ములాడుతున్న జోడెద్దులు

కాంగ్రెసు ఎన్నికల గుర్తు తమదంటే తమదని అధికార, ప్రతిపక్ష కాంగ్రెసు సంస్థలు వాదిస్తున్నాయి.

మైసూరులో జనతా పక్షం

ప్రధాని వర్గంలో చేరికకు నిర్ణయం

బెంగుళూరు, జనవరి 9— మైసూరులో మూడేళ్ళ క్రితం మాజీ కాంగ్రెసువాదులతో ఏర్పడిన జనతాపక్షం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వానికి అధికార పక్షం కాంగ్రెసులో చేరడానికి నిశ్చయించుకున్నది.

జనతాపక్షం క్రిందటి జనవరి ఎన్నికల సమయంలో ఆవిర్భవించింది. మాజీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప ఈ పార్టీని స్థాపించారు. ఈ పార్టీలో మొత్తం 13 మంది సభ్యులు వున్నారు.

మైసూరు అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 216.

జనతాపక్షం నిన్న ఇక్కడ సమావేశమై అధికార కాంగ్రెసులో విలీనీకరణకు నిర్ణయించుకున్నది.

క్రిందటి నెలలో అధికార కాంగ్రెసు కొందాలు మహావీరకు విరోధులుగా హోంమంత్రి శ్రీ చెన్నయ్య, ఇతర అగ్రనాయకులు మహావీర తీర్మానాలను వివరించారు.

శ్రీ చెన్నయ్య తమ నిర్ణయాన్ని తెల్పుతూ ఇక్కడి పత్రికా ప్రకటన చేశారు.

దేశ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని తీసికొన్నట్టు అయన వివరించి

నేడే * మనుషులు మారాలి

శతదినోత్సవం

నటీ నటులకు, సాంకేతిక నిపుణులకు

బహిరంగ సన్మానం

విజయవాడ-1 టౌన్‌లోని గాంధీజీమునిసిపల్ హైస్కూల్ ఆవరణలో సాయంత్రం 4 గం.కు

ఇండియాలోని దేవుని సంఘ (పెంతెకోస్తు) క్రైస్తవ మహాసభలు

విజయవాడ నగరమందు (మొగల్రాజపురము అమ్మిచెట్టువద్ద) కొట్టగడ్డ బస్సు స్టాండు దగ్గర మైదానములో వేయబడిన పందిరి.

1970 జనవరి 14 నుండి 18వ తేదీవరకు ప్రసంగ ప్రత్యాత్మ గాంధిన ఆత్మపూర్ణులైన వక్తలు అమెరికానుండియు స్వదేశమునుండియు వచ్చుచున్నారు. అందరూ ఈ సభలకు వచ్చి దైవ ఆశీర్వాదములు పొందవలెనని ఆహ్వానించుచున్నాము.

ఇట్లు,
ఆహ్వాన కమిటీ.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో తీవ్రవిభేదాలు

ప్రజాసమితి మృతప్రాయమైన సంస్థ అని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జనవరి 9— తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి సాధనకోసం రెండు రోజులపాటు తెలంగాణా ప్రజాసమితి రాష్ట్రస్థాయి సమావేశం జరుగనున్న తరుణంలో ఆ సంస్థలో మరిన్ని విభేదాలు స్పష్టంగా ఏర్పడినాయి. డాక్టర్ చెన్నారెడ్డి నియంతృత్వ వైఖరిపై మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విమర్శతో ప్రజాసమితిలో విభేదాలు స్పష్టమైనాయి.

శ్రీ కొండా లక్ష్మణ్ ఆదిలాబాదులో ఒక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి తన రాజకీయ పునరావాసంకోసం రాజకీయ ఉద్యమంలో తమ స్వార్థాన్ని కలిపివేశారని అనేకమంది కార్యకర్తలు అవలంబించిన నడవడిక అయనను ఎన్నికల కమిషనే ఆరు సంవత్సరాల పాటు రద్దు చేయడానికి బహిష్కరించింది. అటువంటి చెన్నారెడ్డి తెలంగాణా ఉద్యమం పేరుతో తన స్వార్థాన్ని కూడబెట్టుకొంటున్నారని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఆరోపించారు.

(మిగతా 4వ పేజీలో)

మీవేవండీ... మీకు అవందం ఇచ్చేవండీ!

ఎంతో మృదువైన, ఎంతో ఊరట గూర్చే. వర్జీనియా పొగాకుల మేలైన మిశ్రమం.

ఎస్క్వైర్
ఫిల్టరు సిగరెట్లు

ఎస్క్వైర్ త్రాగండి, విదేశ ద్రవ్యం ఆదాచేయండి.
విదేశ ద్రవ్యపు టాదాయే
విదేశ ద్రవ్యపు టార్జన.

55 పై
10 కి

గోల్డెన్ టొబాకో కం. ప్రైవేట్ లి. బొంబాయి-56 భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

1970 జనవరి 10 శనివారం
శ్రీ విశ్వావసుసంవత్సర పుష్య శుద్ధ తదియ
తదియ: సా॥ 3–13 దనిష్ట: రా॥ 10–17
వర్జ్యం: తె॥ 4–58 నుంచి 6–21 వరకు

1970 జనవరి 11 ఆదివారం
శ్రీ విశ్వావసుసంవత్సర పుష్య శుద్ధ చవితి
చవితి: సా॥ 12–15 శతభిషం. రా॥ 8–13
వర్జ్యం: రా॥ 2–14 నుంచి 3–44 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

విజయవాడ

విజయవాడ వచ్చిన ప్రతి వారికి— గవర్నర్ కానివ్వండి, ఇతరులు కానివ్వండి— దాని పారిశుద్ధ్య పరిస్థితే కొట్టవచ్చినట్టు కానవస్తుంది. ఇరుకు సందులు, మురికి గొందులు, ఈగలు, దోమలు ముసురుతున్న చెత్తకుప్పలు, గోతులు పడిన రోడ్లు — విజయవాడ వచ్చిన ఎవరికైనా ముందుగా స్వాగత మిచ్చేవి ఇవే

విజయవాడ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా సాగలేదు. పట్టణంలోని గృహనిర్మాణం నిర్ణీత పథకం ప్రకారం జరగలేదు. పట్టణం దాని ఇష్టం వచ్చినట్టు పెరిగిపోయింది. అందువల్లనే అందాల పట్టణంగా తీర్చిదిద్దడానికి వుండవలసిన హంగులన్నీ వున్నా, ఆంధ్ర రాష్ట్రం మొదటి గవర్నర్ శ్రీ త్రివేది వలుకులో ఇది "మురికివాడ"గానే మిగిలిపోయింది.

ప్రక్కనే ప్రవహిస్తున్న కృష్ణానది; పట్టణం మధ్యలో కొండలు; ఎక్కడ చూచినా కాల్వలు — ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి ఇన్ని హంగులున్నా, పారిశుద్ధ్యం విషయంలో మాత్రం ఇది ముందడుగు వేయలేకపోతున్నది.

ఒక్క విజయవాడ మాత్రమే ఇలా వున్నదని మా అభిప్రాయం కాదు; ఆంధ్రప్రదేశ్‌లోని తక్కిన పట్టణాల పరిస్థితి దానికంటె భిన్నంగా వున్నదని మా వుద్దేశం కాదు. అయితే, ఆంధ్ర దేశానికి నడిబొడ్డులో వున్న పట్టణం పారిశుద్ధ్య పరిస్థితి-కొన్ని జిల్లాలకు రాజకీయ, వ్యాపార, రవాణా కేంద్రంగా వున్న పట్టణం పరిస్థితి – తక్కిన పట్టణాలకంటె భిన్నంగా వుండవలదా ?

పట్టణాన్ని అభివృద్ధిచేయాలని విజయవాడ పురపాలక సంఘం చాలాకాలంగా కృషి చేస్తూనే వున్నది; ఇందుకు ఏవేవో పథకాలను అమలు జరుపుతూనే వున్నది. 1960–62 సంవత్సరాల మధ్య స్పెషలాఫీసర్ పరిపాలనలో పట్టణాభివృద్ధికి కొన్ని పునాదులు పడకపోలేదు కూడా. కాని, ఆ తరువాత తిరిగి యథాస్థితి ఏర్పడింది.

కీడచిన పదిహేను సంవత్సరాలుగా రాజకీయాలు కారణంగా విజయవాడలో మునిసిపల్ కౌన్సిల్ పూర్తికాలం– అయిదు సంవత్సరాలు– అధికారంలో వుండడం జరిగలేదు. రెండు, మూడు సంవత్సరాలు కాగానే వర్గ రాజకీయాల కారణంగా పురపాలక సంఘం రద్దుకావడం, స్పెషల్ ఆఫీసర్ పరిపాలన ఏర్పడడం సాధారణ విషయమైపోయింది. ఇటీవలి కాలంలో విజయవాడ అభివృద్ధి కుంటుపడడానికి ఇదొక కారణమని చెప్పవచ్చు. మొన్న తనకు విజయవాడ పురపాలక సంఘం చేసిన పౌర సన్మానంలో గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ చెప్పినట్టు, పురపాలక సంఘం వార్షికాదాయం 95 లక్షలలో సగభాగం సిబ్బంది నిర్వహణకు వ్యయం కావడం కూడా ఇందుకు మరొక కారణం కావచ్చు. కాగా, ఆదాయం పెంపుదలకు గవర్నర్ చేసిన అక్ట్రాయ్ పన్ను విధింపు వంటి సూచనలలోని సాధక బాధకాలను పరిశీలించి, ఈ విషయంలో పురపాలక సంఘం ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది.

పోతే, ఈ సందర్భంలోనే గవర్నర్ చేసిన మరొక సూచన ఆలోచించదగినట్టిది. విజయవాడ పెద్ద వ్యాపార కేంద్రం. ఈ పట్టణం నుంచి అమ్మకం పన్ను రూపేణా ప్రభుత్వానికి పెద్ద ఆదాయమే వస్తున్నది. గవర్నర్ సూచించినట్టు, ఈ ఆదాయంలో కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధికి కేటాయించవచ్చు. ఈ విషయాన్ని అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు పురపాలక సంఘం కూడా పరిశీలించవలసివుంటుంది.

విజయవాడ పట్టణాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళికను ఏనాడో రూపొందించడం జరిగింది. దీని అమలుజరిగితే, పట్టణం రూపురేఖలు కొంతవరకు మారవచ్చు. అయితే, గవర్నర్ శ్రీ దేశాయ్ తిరిగి హెచ్చరించినట్టు నేడు నాలుగు లక్షలు మాత్రమేవున్న విజయవాడ జనాభా మరొక దశాబ్దం గడిచేసరికి రెట్టింపున్నర కావచ్చు. బృహత్ ప్రణాళికారచయితలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనగలరనే విశ్వసిస్తున్నాము.

డ్రెయినేజి స్కీము వచ్చే సంవత్సరాల తరబడి కాలయాపన జరగకుండా సాధ్యమైనంత త్వరలోనే విజయవాడ అభివృద్ధికి తలపెట్టిన బృహత్ ప్రణాళిక అమలుజరగగలదని ఆశిస్తున్నాము

రాష్ట్ర ఉపాధికల్పన కమిటీ పునర్వ్యవస్థీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9—ఉపాధి కల్పన విషయంలో రాష్ట్ర కమిటీని, కార్మికశాఖ మంత్రి చైర్మన్‌గా మరొక రెండు సంవత్సరాల వాటు ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది.

ఈ కమిటీలో అధికారుల ప్రతినిధులు; వాణిజ్య, పరిశ్రమల మండలి సమాఖ్య అధ్యక్షులు, హెచ్. ఎం. టి. వారి మేనేజరు శ్రీ వి. రామచంద్ర, గుంటూరు, భారత వాణిజ్యమండలి అధ్యక్షులు.

పర్యవేక్షణ సంస్థల ప్రతినిధులు: శ్రీ ఎస్. సత్యనారాయణ (ఐ. ఎన్. టి. యు. సి.) శ్రీ ఐ. ఆర్. గోవిందరావు (హింద్ మజ్దూర్ సభ). శ్రీ కె. సత్యనారాయణ (ఎ. సి. టి. యు. సి.)

ఇతర సభ్యులు:

ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, వైద్యారోగ్య శాఖల కార్యదర్శి కానివ్వబడ్డారు శ్రీమతి విరోజినీ పుల్లారెడ్డి, డాక్టర్ ఆర్. పి. చెంచయ్య (ఉస్మానియా యూనివర్సిటీ). ప్రొఫెసర్ ఎం. అప్పు. కాపు. శ్రీ కె. శ్రీధర్మాధికారి, శ్రీ టి. పాండురంగం ఎం. ఎల్. ఎ. శ్రీ కె. సుబ్బారెడ్డి, ఎం. ఎల్ ఎ. పెంబర్తి ఎక్సైజ్ కలెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్, విద్యుత్ అకౌంటెంట్ జనరల్, దక్షిణ మధ్యరైల్వే సీనియర్ వర్క్ మేనేజర్ ఆఫీసర్, రాష్ట్ర ఎగుమతులకు చెందిన మరి 14 మంది అధికారులు.

ప్రమాదవశాత్తు తుపాకి పేలి ఒకరి మృతి

కరీంనగర్ జిల్లాలో దుర్ఘటన

హైదరాబాద్, జనవరి 9— ఒక వ్యక్తి తుపాకి పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు మరొక వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన ఒకటి కరీంనగర్ జిల్లా మొన్న జరిగినట్టు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

లక్ష్మారెడ్డి అనే వ్యక్తి ఒక తుపాకిని, కొడుకు పోలీసు పేషన్ కుటుంబ స్వాధీనం చేసేందుకు ఎదురుగా వస్తోంటాడు, ఏడ్రిమడుగు (గ్రామానికి చెందిన మురిశెట్టి రావుకు స్వాధీనం చేసేందుకు వచ్చాడని, పిస్తోలుకు తూటాలు వుండే అడుగుభాగాన్ని తీసేందుకు ప్రయత్నించగా అకస్మాత్తుగా ట్రిగ్గర్‌కు తగిలి ఒక తూటా విమిపాలగిన హనుమాన్ అనే వ్యక్తికి తలకు తగిలిందని తెలుస్తున్నది.

హనుమాన్, కరీంనగర్ ఆస్పత్రిలో మరణం చెందినట్టు ఈ వార్తలు తెలుపుతున్నాయి.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ లాల్‌బహదూర్ నిజాయతీ, నిరాడంబరత్వాలు

[నేడు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చతుర్థ వర్ధంతి సందర్భంగా ఆయన నిజాయితీ, నిరాడంబరత్వాలను వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము]
— ఎడిటర్

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిర్యాణం చెంది నేటికి పరిగా వాటు సంవత్సరాలు నిండాయి. ఆయన ప్రధానిగా పుట్టిన పద్దెనిమిది మాసాలే అయినా, భారతదేశ చరిత్రపై తన చెరగనిముద్ర వేసివెళ్ళారు. ఎవరో అన్నట్టు, పద్దెనిమిది సంవత్సరాలాటు నవాబుగా వుండి శ్రీ నెహ్రూ చేయలేకపోయిన కార్యాలను ఆయన చేశారు. శ్రీ నెహ్రూ తనవటాయిస్తున్న పెక్కు సమస్యలపై ఆయన నిర్ణయాలు తీసుకోగలిగారు. అందువల్లనే శ్రీ శాస్త్రి మరికొన్ని సంవత్సరాలు జీవించివుంటే దేశం ఎస్థితి ఎలా వుండేదోనని కొందరు అనడం కన్పిస్తుంది.

వంశపారంపర్య ముఖ్యమంత్రి పర్యాన్ కైరాన్‌పై వచ్చిన ఆరోపణల విచారణకు ఉద్దేశించిన దాస్ కమిషన్ నివేదికపై చర్య తీసుకోనడానికి శ్రీ నెహ్రూ, తటపటాయిస్తుండగా, ఆ నివేదికను శ్రీ శాస్త్రి వెలికితీసి చర్యకై కొని, శ్రీ కైరాన్ చేత రాజీనామా యిప్పించారు.

అలాగే అవినీతి ఆరోపణలు వున్న ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా తన పదవికి రాజీనామా చేయకుండా మొండి చేస్తుండగా ఆయన చేత శ్రీ శాస్త్రి రాజీనామా చేయించారు.

పరస్పర వ్యావహారిక్య పోరాటానికి స్వతంత్ర భారత దేశం సహకరించ చేస్తుందని గాంధీజీ 1947 లో హామీ యిచ్చారు. కాని, శ్రీ నెహ్రూ తన హామీలో ఆ విషయాన్ని వ్రస్తావించడానికి – పాకిస్థాన్ ఆగ్రహం కలిగించేదిగా వుద్దేశంతో – తటపటాయించేవారు. కాని, శ్రీ శాస్త్రి ఈ విధానాన్ని మార్చివేసి, పరస్పర వ్యావహారిక్య పోరాటానికి ఇండియా సహకరించ చేస్తుందని బాహాటం చేశారు. నెహ్రూ అవలంబించిన వైఖరికి ఇది పూర్తిగా విరుద్ధమైనది. అయినా శ్రీ శాస్త్రి స్వతంత్ర దృక్పథాన్ని ప్రదర్శించారు.

అలాగే కాశ్మీరులో మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశం అపహరించబడినప్పుడు, అల్లాంతా ఆందోళనకు విషయమైన ఆ అయిదు ప్రదేశాలలో ఎక్కడా పాకిస్థానీ అధికారులు అయిన కార్యదర్శులకు విచారణ జరిపారు.

పాక్ దురాక్రమణ

ముఖ్యంగా పాక్ దురాక్రమణ సందర్భంలో ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, చొరవ యావత్ప్రపంచాన్నే ఆశ్చర్యపరచివేసాయి. అంతకు పూర్వమే కచ్‌లో పాకిస్థాన్ పాల్పడిన దురాక్రమణ విషయంలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ పద్ధతులపై యుద్ధవిరమణకు ఇండియా అంగీకరించినందువల్ల, శ్రీ శాస్త్రి ఒత్తిడికి లొంగిపోయారన్న వదంతి వచ్చింది. కాని, ఆ తర్వాత పాక్ దురాక్రమణ సమయంలో ఆయన ప్రదర్శించిన కార్యదక్షత, సత్వర నిర్ణయశక్తి పాశ్చాత్యుల ప్రశంసలు పొందినవి.

నిరాడంబరత్వం

శ్రీ శాస్త్రి నిరాడంబరుడు. ఆయన యు. పి. మంత్రిగా వుండగా, ఆయన గదికి ఎయిర్ కండిషన్ చేయడానికి వచ్చినవారు ఇంటికి వచ్చారు. ఆ సమయంలో శ్రీ శాస్త్రి ఇంటిలో లేరు. ఇంటిలోనివారు శ్రీ శాస్త్రి గదిని ఎయిర్ కండిషన్ చేయడానికి అంగీకరించారు. సాయంత్రం శ్రీ శాస్త్రి ఇంటికి వచ్చేసరికి తన గదిని ఎయిర్ కండిషన్ చేసివుండడం చూచి ఆశ్చర్యపడ్డారు. ఆయనకు కొంచెం కోపంకూడా వచ్చింది. ఆ సమయంలో వారిని పిలిపించి ఎయిర్ కండిషనింగ్ తీయించివేశారు. ఎవరో పుట్టినరోజు ఎయిర్ కండిషన్ అలవాటు అయితే ఎవరికో లేనట్లు యిబ్బంది కాదా? చన్నప్పటి నుంచి మనం ఎయిర్ కండిషన్ గదిలో వున్నామా?" అని ఆయన ఎయిర్ కండిషనర్ యంత్రాన్ని పని వారు తీసుకువెళ్ళిపోయేందుకు విధిస్తున్నారు ఇంటిలోని వారికి చెప్పారు.

తమిళనాడులోని అరియలూరువద్ద జరిగిన రైలు ప్రమాదం తర్వాత అప్పటి రైల్వే మంత్రి శ్రీ శాస్త్రి తనకు ఆ ప్రమాదం బాధ్యత వహించడంగా లేకపోయినా రైల్వే మంత్రిగా తనకు ఆ ప్రమాదానికి సంబంధించి నైతిక బాధ్యత కలదని భావించి పదవికి రాజీనామా చేశారు. సాయంత్రం పదవికి విరమించి ఇంటికి వచ్చి బస్సులో వెళ్ళారు. ఇంటికి వెళ్ళి "నాకు ఇక మంచి ఉద్యోగం వుంటుంది. ఇక మంచి కూర వండడం మానివేయి" అని భార్యతో చెప్పారట.

శ్రీ శాస్త్రి వస్త్రధారణ నిరాడంబరంగా వుండేదాన్ని. ఎలాంటి అర్భాటం వుండేదికాదు. అందులో ఆయన అర్భకుడు కూడా కావడంవల్ల ఒక విచిత్రదృశ్యం జరిగింది.

యు. పి. హోంమంత్రి శ్రీ శాస్త్రి లక్నోనుంచి ఢిల్లీ ఉత్తర ప్రయాణం చేస్తున్నారు. ఆ ఉదయం రైల్వే స్టేషన్‌లో హోమ్ మంత్రి వస్తున్నారని పోలీసు అధికారులు అందరు హడావుడిగా వున్నారు. హోమ్‌మంత్రి రాకకోసం అధికారులు, అనధికారులు స్టేషన్‌లో నిరీక్షిస్తున్నారు.

శ్రీ శాస్త్రి వున్న పెట్టె ప్లాట్‌ఫారం దివరికి వెళ్ళినందువల్ల అయనకోసం నిరీక్షిస్తున్నవారు ఆయనను వెంటనే గుర్తుపట్టలేక పోయారు. వెంటనే శ్రీ శాస్త్రి రిక్షా దిగి ప్లాట్‌ఫారం మధ్యకు వస్తున్నారు అక్కడ వున్న ఒక కానిస్టేబుల్ ఆయనే శ్రీ శాస్త్రి అని తెలియక "ఎవరి? 'హోమ్ మంత్రి వస్తున్నారు. ఇటువెళ్ళకు ! అటువెళ్ళు" అంటూ ఆ హోమ్‌మంత్రిని గద్దించాడు. అయినా శ్రీ శాస్త్రి తానే హోమ్ మంత్రినని చెప్పలేదు. అతడు వెళ్ళవదన్న వైపు వెళ్ళనూ లేదు. ఇంతలో ఆయన కోసం వెతుక్కుంటూ అధికారులు, అనధికారులు అటు వచ్చారు. తాను గదమాయించి, అడుకొనుచున్న వ్యక్తే తమ హోమ్ మంత్రి అని తెలుసుకున్న తరువాత ఆ పోలీసుకు గుండె ఆగినంత పని అయింది.

శ్రీ శాస్త్రి మంత్రిగా వున్నా, మామూలువ్యక్తిగా వున్నా నాలుగైదు బొక్కలతండ్రి ఎక్కువవుండేవి కావు. ఒకసారి కేంద్ర హోమ్ మంత్రిగా వుండగా ఆయన ఏదో ఉత్సవానికి వెళ్ళవలసి వచ్చింది. ఆయనకు వున్న బొక్కలలో రెండింటిని శ్రమకి లలితా శాస్త్రి పెట్టె సర్దింది తీరా ఉత్సవానికి వెళ్ళిన తర్వాత మరొక బొక్కా తొడుక్కోవాలే దాని చొక్కా అంతా చిరిగివుంది. వెంటనే ఆయన మరొక బొక్కాకోసం చూస్తే అదికూడా చిరిగే వుంది. వెంటనే ఆయన తన రెండు బొక్కాలనుంచి బొక్కాదారిని దిద్దివేయడం ఎవరాను అతను ఒక బొక్కాను దీసి, దాని గుండ్లను అతుకువేసి రెండవ బొక్కాను కుట్టాడు. తాను అతుకువేసిన బొక్కా కేంద్రహోం మంత్రిదన్న విషయం అడుగకే ఆ తర్వాతకాని తెలియలేదు!

మరి, అంత నీరసంగను కనుకనే, అంత పేరాడంబరమునకనే అంతకాలం మంత్రి పదవి నిర్వహించినా ఒక్క పైసా కూడా బ్యాంకు అకౌంటులు లేకుండా అయన మరణించారు. ముందు వంగతి ఆలోచించకుండా అయన దేశ సేవ కొనసాగించి తమిళాన్ని అంకితం చేశారు.

అలాంటి మహానుభావులు ఏ దేశానికైనా ఎన్నడో కాని లభించరు.

—తుర్లపాటి కుటుంబరావు

"ప్రభుత్వ విధాన మేదైనా హరిజనులు త్రాగుడు మానివేయాలి"

విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యకర్తల సమావేశంలో గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 9—

హరిజనులు త్రాగుడు మానివేయాలని, అందుకై తగు ప్రచారాన్ని కూడా వారు చేపట్టవలసి వున్నదని నేటి ఉదయం ఇక్కడ జరిగిన రాష్ట్ర హరిజన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ విజ్ఞప్తి చేశారు

ఇటీవలనే కల్లు, సారాలు సేవించడం వల్ల ఆరోగ్య రద్దుచేసేవి, హరిజన కార్యకర్తలు విస్తృతగా వ్యవహరించి, గ్రామీణ ప్రాంతాలలో తగు ప్రచారాన్ని కొనసాగిస్తూ, తమ సంఘాన్ని అభివృద్ధిపరచుకోవాలని అన్నారు.

తాము వెనుకబడిన తరగతులకు చెందిన వారమని విషయాన్ని విస్మరించి, గ్రామీణ ప్రాంతాలలో తక్కిన కులాలతో కలసి మెలసి తిరుగుతూ సాంఘిక, ఆర్థిక స్థాయిని పెంపొందించుకొనవలసి వున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం హరిజనుల ఆర్థిక, నైతిక స్థాయిలను పెంపొందించుటకు అనేక పథకాలను అమలుజరుపుతున్నదని అన్నారు. హరిజనుల పరిస్థితి కొంతవరకు మెరుగుపడినా వారికి పనికి సౌకర్యాలు ప్రభుత్వం ఇంతవరకు సమకూర్చలేకపోయిందని అన్నారు.

ఇందుకు భూముల సంపాదన విషయం ప్రస్తావించి, ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినదని, త్వరలో పంచే కార్యక్రమం పూర్తికాగలదని అన్నారు.

ప్రతి విషయానికి ప్రభుత్వం మీదనే ఆధారపడకూడదని, వారి స్వశక్తితో కార్యక్రమాలను చేపట్టవలసి వుందని గవర్నర్ తెలియచేశారు.

ప్రభుత్వం హరిజన సమస్యలను పాసు భూతితో పరిశీలించేందుకు తాము కూడ కృషిచేయగలమని అన్నారు. ఏ కులం వారైనా కొన్ని ఇబ్బందులకు గురియైనప్పుడు వాటిని అర్థం చేయవలసివుంది, ప్రత్యేకంగా హరిజనులనే హీనపరచేయడం వారిని చెప్పడం సబబు కాదని, తప్పులు చేసిన వారిని శిక్షించడం సహజంగా కార్యకర్తలు గుర్తించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

తొలుత ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘ్ తరపున కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు వినతిపత్రం సమర్పించారు.

హరిజన బాలురకు శ్రీ వేమూరి కూర్మయ్య హరిజనుల కష్టనష్టాలను గవర్నర్‌కు వివరించారు.

పాలపాడు ఫ్యాక్టరీ సందర్శన

నేటి ఉదయం కొమ్మాది గుండ్ల సమయంలో స్థానిక పాలపాడు ఫ్యాక్టరీని రాష్ట్ర గవర్నర్ సందర్శించారు. రాష్ట్ర మిల్కు కమిషనర్ శ్రీ ఎ. ఎస్. ఏకాశరావు ఫ్యాక్టరీవద్ద స్వాగతం చెప్పి, ఫ్యాక్టరీ పని చేసే తీరుతెన్నులను వివరించారు.

అనంతరం ఇండస్ట్రియల్ ఎస్టేట్, జవహర్ ఆటోనగర్లను కూడా సందర్శించారు.

కార్యక్రమానంతరం ప్రకాశం బారాజీని సందర్శించి అక్కడ అధికారులను వివరాలను అడిగి తెలుసుకొన్నారు.

"వివిధ భారతి" కార్యక్రమాలలో మార్పు

విజయవాడ, జనవరి 9— ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి "వివిధ భారతి"కి చెందిన సూచిత కార్యక్రమాలు ఈనెల 11 వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి.

1965 లో ఆవిష్కరించిన చిత్రకారులు, గ్రామీణ ఉత్తరాలకు జవాబులుఅనే కార్యక్రమాలను పునరుద్ధరించారు.

ప్రముఖ మన్ను మనోరంజన్, మన్ దాహెగీత్ పాటా మహాను కార్యక్రమంలో మార్పులుండవు.

రోజువారి కార్యక్రమం "మధువన్"లో పాత చిత్రాల రికార్డులు వినిపిస్తారు. కాగా వరికొత్త పరిచయ రికార్డులను అందిస్తారు. ముఖ్య పెద్ద దినాలలో "నూతన చిత్ర సంగీత్"అనే కార్యక్రమంలో వినిపిస్తారు.

* * *

విజయవాడ, జనవరి 9— ఇక్కడ వంగీత పరిషత్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 12 వ తేదీ సాయంత్రం అమృతసర్ గంటంబలు ఆకాశవాణి విజయవాడ కేంద్ర రేడియో వినోదిక ప్రసారం చేస్తుంది.

తెలంగాణా ప్రజాసమితి నగరశాఖ అధ్యక్షులుగా శ్రీ బి. రామ్‌దేవ్ ఎన్నిక

హైదరాబాద్, జనవరి 9— తెలంగాణా ప్రజాసమితి నగర మండలి అధ్యక్షులుగా మాజీ కానివ్వబడ్డారు శ్రీ బి. రామ్‌దేవ్ ఎన్నికైనారు. కార్యవర్గానికి సభ్యులను నామినేట్ చేసేందుకు శ్రీ రామ్‌దేవ్‌కు అధికార మిచ్చారు.

హైదరాబాద్‌జిల్లా ప్రజాసమితి అధ్యక్షులుగా కానివ్వబడ్డారు శ్రీ ఎం. మాణిక్‌రావు ఎన్నికైనారు.

చంద్ర గ్రహ జననం పై శాస్త్రజ్ఞుల తర్జన భర్జనలు

న్యూఢిల్లీ, జనవరి 9— భూగ్రహం అది స్వరూపం దిగ్గ తుగమండే వాయుగోళమని, దానినుంచే చంద్రగ్రహం కూడా జనించి వుండవచ్చునని ఒక శాస్త్రజ్ఞుడు ప్రతిపాదించాడు.

భూమి చల్లబడి ఖండాలు, మహా సముద్రాలుగా ఏర్పడడానికి ముందు చంద్రుడు శకలాలుకావడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ విల్సన్‌నోవి తిట్సుమోటో ఒక ఇంటర్వ్యూలో అలా చెప్పాడు.

చంద్రధూళి 4 600 పదిలక్షల సంవత్సరాలనాటిదని, అంటే గ్రహమండలం కాలంనాటిదని, అయితే, చంద్రశిలల వయస్సులో చాలా వ్యత్యాసమని, సహజా 3 600 నుంచి 4,000 పదిలక్షల సంవత్సరాలనాటివని ఆయన చెప్పారు.

శాస్త్రజ్ఞుల సమాచారం ప్రకారం చంద్రగోళం వయస్సు 4,600 పదిలక్షల సంవత్సరాలుగా నిర్ధారించవచ్చునని, అయితే చంద్రగోళం జన్మవృత్తాంతం తెలియజేసేందుకు కష్టమని డాక్టర్ తిట్సుమోటో చెప్పారు.

చంద్రుని జననంపై ఊహాగానాలు పాగుతున్నప్పుడు కొలదీ తరువాత భూమి నుంచి మాత్రం జన్మించలేదని చెప్పవచ్చునని తమకు స్పష్టీకరించారు.

భూమితో పోల్చిచూస్తే చంద్రుని సాంద్రత తక్కువ అని ఆ శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

భూగ్రహం ఏర్పడుతున్న దశలో అనిరి అయిరోయిన పరిశీలిస్తుంటే చంద్రుడు జన్మించాడని ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎ. ఇ. రింగ్‌వుడ్ ప్రతిపాదించాడు.

అనిరి అయిరోయిన పరిశీలిస్తే చల్లబడి భూమిచుట్టూ పరిభ్రమించే చిన్న గ్రహంగా ఏర్పడినట్లయితే, ఈ చిన్నచిన్న గ్రహాలు కలసి చంద్రుడుగా రూపొంది వుండవచ్చునని డాక్టర్ రింగ్‌వుడ్ చెప్పాడు.

అయితే ఈయన వాదనను డాక్టర్ కొనాల్ ఖండించారు.

డాక్టర్ రింగ్ వుడ్‌సిద్ధాంతంలోని పరిశీలన్ సేకరం భూమికి కక్ష్యలో పరిభ్రమించడానికి తగిన వేగాన్ని ఇవ్వజాలదని డాక్టర్ జాన్ ఒబ్రిన్ అన్నారు.

ప్రభుత్వోద్యోగుల సమ్మె

రెండు లక్షలమందికి పైగా హాజరైనగలరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— తమ కోర్కెలు పరిష్కారం నిమిత్తం తొమ్మిది సంఘాలకు చెందిన రెండు లక్షలకు పైగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు వచ్చే మార్చి నెల మొదటివారంలో ఒక రోజు సమ్మె చేయాలని నిశ్చయించారు.

బోరాటాన్ని నిర్వహించి, అమలు జరిపేందుకు ఆంధ్ర ఎస్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములుతో ఒక కార్యాచరణ సంఘాన్ని నియమించారు.

సమ్మెలో పాల్గొనడానికి నిశ్చయించిన సంఘాలు ఎస్. జి. ఓ. ల సంఘం, స్కేల్ పేయిడ్ అసోసియేషన్, వైద్య ఉద్యోగులు, ప్రభుత్వ ప్రెస్ వర్కర్లు, పి. డబ్ల్యు. డి. వర్కర్లు, హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్.

మార్చి మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె

రెండు లక్షలమందికి పైగా హాజరైనగలరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— తమ కోర్కెలు పరిష్కారం నిమిత్తం తొమ్మిది సంఘాలకు చెందిన రెండు లక్షలకు పైగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు వచ్చే మార్చి నెల మొదటివారంలో ఒక రోజు సమ్మె చేయాలని నిశ్చయించారు.

బోరాటాన్ని నిర్వహించి, అమలు జరిపేందుకు ఆంధ్ర ఎస్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములుతో ఒక కార్యాచరణ సంఘాన్ని నియమించారు.

సమ్మెలో పాల్గొనడానికి నిశ్చయించిన సంఘాలు ఎస్. జి. ఓ. ల సంఘం, స్కేల్ పేయిడ్ అసోసియేషన్, వైద్య ఉద్యోగులు, ప్రభుత్వ ప్రెస్ వర్కర్లు, పి. డబ్ల్యు. డి. వర్కర్లు, హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్.

* * *

విజయవాడ, జనవరి 9— ఇక్కడ వంగీత పరిషత్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 12 వ తేదీ సాయంత్రం అమృతసర్ గంటంబలు ఆకాశవాణి విజయవాడ కేంద్ర రేడియో వినోదిక ప్రసారం చేస్తుంది.

తెలంగాణా ప్రజాసమితి నగరశాఖ అధ్యక్షులుగా శ్రీ బి. రామ్‌దేవ్ ఎన్నిక

హైదరాబాద్, జనవరి 9— తెలంగాణా ప్రజాసమితి నగర మండలి అధ్యక్షులుగా మాజీ కానివ్వబడ్డారు శ్రీ బి. రామ్‌దేవ్ ఎన్నికైనారు. కార్యవర్గానికి సభ్యులను నామినేట్ చేసేందుకు శ్రీ రామ్‌దేవ్‌కు అధికార మిచ్చారు.

హైదరాబాద్‌జిల్లా ప్రజాసమితి అధ్యక్షులుగా కానివ్వబడ్డారు శ్రీ ఎం. మాణిక్‌రావు ఎన్నికైనారు.

"ఎ. ఐ. టి. యు. సి. మహాసభ వాయిదా సాధ్యపడదు"

శ్రీ పి. రామమూర్తి అభ్యర్థనను శ్రీ డాంగే సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 9— గుంటూరులో 28 వ తేదీన ప్రారంభంకావున్న ఆలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ మహాసభలను వాయిదా వేయడం సాధ్యపడదని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే విన్న స్పష్టంచేశారు.

మహాసభను వాయిదా వేయాలని వర్కింగ్ కమిటీ సభ్యుడు, మార్క్సిస్టుపార్టీ నాయకుడు అయిన శ్రీ పి. రామమూర్తి కోరారు.

మహాసభ ప్రారంభించడానికి ముందు సంఘ ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడంపై కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలు ఒక ఒప్పందానికి రావాలని ఆయన కోరారు.

28 వ తేదీన ఎ. ఐ. టి. యు. సి. మహాసభ జరగాలని ఇటీవల జరిగిన వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించినదని, అప్పుడు మహాసభను వాయిదా వేయాలని ఎవరూ ప్రతిపాదించలేదని శ్రీ డాంగే అన్నారు

సంఘం చీలిక రాకుండా నివారించడానికి ప్రతినిధులందరూ హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జనవాక్యం

విజయవాడలో నిర్మించనున్న హరిజన కమ్యూనిటీ హాలు

ఇటీవల విజయవాడలో పాంపీకరణ-క్షేమలాభ మంత్రి మురికి పేటలను సందర్శించిన సందర్భంగా విజయవాడలో బలహీనవర్గాల వసతి ఉపయోగం కమ్యూనిటీ హాలును నిర్మించడానికి అర లక్ష మంజూరు చేసినట్టు చెప్పడం హర్షించదగిన విషయం.

అగ్రవర్ణాలవారుగా భావించబడుతున్న వారికి వసతులు, హోటలు ఉన్నాయి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వం తలపెట్టిన కమ్యూనిటీ హాలును విజయవాడ ముఖ్యమైన సెంటరులో నిర్మించవలసినదిగా సూచిస్తున్నాము.

స్థానిక సాంఘిక సేవాసంస్థ—ఎస్. ఎస్. డి. వారు డాక్టరు బి. ఆర్. అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ, హాలును నిర్మించవలసిన స్థలాలు పేర్కొని స్థలాన్ని నిర్ణయించారు. దానిలో ఒక పాతబడుకూడ వెనిస్టున్నాయి. అది స్థలంలో ప్రభుత్వం

వియత్నాం శాంతి చర్చలు

రహస్యంగా జరగాలన్న అమెరికా ప్రతిపాదనకు కమ్యూనిస్టుల తిరస్కృతి

పారిస్, జనవరి 9—

వియత్నాం శాంతి సంభాషణలు రహస్యంగా జరగాలని అమెరికా నిన్నటి సమావేశంలో ప్రతిపాదించింది. అయితే ఈ ప్రతిపాదనను హానోయ్, వియత్కాంగ్ ప్రతినిధివర్గాలు త్రోసిపుచ్చాయి.

ఇటువంటి ప్రతిపాదన చేయడం ఇది రెండవసారి అని అమెరికా ప్రతినిధి విలియమ్ హ్యావీస్ చెప్పాడు. రహస్య చర్చలు జరపడంద్వారా అవలంబిస్తున్న సమస్యలను పరిష్కరించడం సాధ్యపడగలదని ఆయన పేర్కొన్నాడు.

గెరిల్లాలతో చర్చలకు సైగాన్ సంసిద్ధత

సైగాన్, జనవరి 9— వియత్కాంగ్ గెరిల్లాలతో యుద్ధవిరమణను గురించి చర్చించడానికి, ఎన్నికలలో హామీపాలొన్నడానికి అంగీకరించడానికి దక్షిణ వియత్నాం సిద్ధంగా వున్నదని ప్రెసిడెంటు గుయెన్ వాన్ థియూ నిన్న పునరుద్ఘాటించాడు.

ఆయన ఉత్తర ప్రజా సద్దేశించి రేడియోలో మాట్లాడుతూ, కమ్యూనిస్టులు దక్షిణ వియత్నాంలో ప్రభుత్వాన్ని కూలదోయ వత్తిడి చేస్తున్నారని విమర్శించాడు.

పారిస్ శాంతి చర్చలలో ఇప్పటికి 48 సమావేశాలు జరిగినా "ఎటి పరిశాలు"

ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సూర్యలంక

1970-71 ఆర్థిక సంవత్సరమునకు సుగంధ ద్రవ్యములు సేకరణ చేయుటకు భారతదేశ అధ్యక్షుని తరపున కమాండింగ్ ఆఫీసర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, సూర్యలంక (బాపట్ల) దాట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే టెండరు పిలువబడినది. టెండరు 28-1-70 వరకు కొనబడుచున్నవి. ఇన్ క్వయిరీస్ చేయుటకు కంట్రాక్టు లు ప్రాధాన్యత యివ్వబడును. కంట్రాక్టు ఎస్టిమేటు విలువ రు. 20 000/- సుగంధద్రవ్యముల వివరములు కిలోలలో కావలసిన మొత్తము తిరుపతి వివరించబడినవి.

1) జాజికాయ-20, 2) లవంగాలు-50 3) దాల్చినచెక్క-60, 4) యాలకులు పెద్దవి-50, 5) మెంతులు-50 6) ఇంగువ-30 7) గసగసాలు-50, 8) బిరియాని ఆకు-10 9) ఎండు మిరపకాయలు ఎర్రవి - 170 10) ధనియాలు-150, 11) పసుపుకొమ్ము-100 12) గింజలు లేని చింతపండు - 200, 13) తేనెక్షర - 80, 14) మిరియాలు-60 15) అనాస-50 16) అల్లము (తాజాది)-25 17) వెల్లుల్లి-120.

ఆర్థిక సంవత్సరములో కంట్రాక్టు ఎస్టిమేటు ఎలాన మారియు పనులు చేయవలసిన వివిధ రకముల సుగంధ ద్రవ్యముల మొత్తములకు ఇంటెండింగ్ అధికారి బైడు కాకాండు.

టెండరు ఫారములు మరియు కంట్రాక్టు వివరములు పై ఆఫీసరుకు దరఖాస్తు చేసి ఉచితముగా 27-1-1970 వరకు పొందవచ్చు. టెండరు ఫారములు పూర్తిచేయుట ఎర్నెస్టుమనీ మొత్తము. చేయవలసిన సెక్యూరిటీ వగైరాలకు సంబంధించిన వివరములగాను ఇనీ స్ట్రక్షన్స్ టెండరు ఫారములో ఇవ్వబడును. టెండరు 28-1-1970 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. గాన పాల్గొనదలచు వారు హాజరై టెండరుదారు ఎదుట తెలియవలయును.

davp 682 (355)/69.

వర్గీకృత ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

వేమప్పేట్లు. పేపరు ఏజెంటింగ్ మెషీన్లు, కాళ్ళముల మోటాటికి అర్డరు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి రాబడి గ్యారంటీ

BHARADWAJ & Co (Regd)
Pakki Sarai St, Aligarh(U.P.)

వేలము ప్రకటన

భట్లూరు గ్రామ పంచాయితీ

వతోపల్లి తాలూకా భట్లూరు గ్రామ పంచాయితీ పూర్వ చెల్లింపు తుమ్మచెట్లు తేది 12-1-70 వ తేదీ సోమవారం వగైరా 12 గంటలకు దివిజనల్ పంచాయితీ ఆఫీసు గారి సమక్షమున బహిరంగ వేలము చేయబడును. గాన పాల్గొనదలచు పాటదారులు హాజరవచ్చును. పాట వరతులు పంచాయతీ కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

కోదెల సుబ్బారావు,
సర్పంచ్.

పశ్చిమ ఆసియా పరిస్థితి

మూడు సిరియన్ మిగ్-21 విమానాల కూల్చివేత

అరబ్ రిపబ్లిక్ స్థావరాలపైన, లెబనీస్‌లోని గెరిల్లా కేంద్రాలపై కూడా ఇజ్రాయెల్ దాడులు

టెల్ అవీవ్, జనవరి 9—

ఇజ్రాయెల్-సిరియన్ యుద్ధవిరమణ శ్రేణి సమీపంలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు నిన్న మూడు సిరియన్ మిగ్ విమానాలను కూల్చివేసినట్లు సైనిక ప్రతినిధి చెప్పారు.

సిరియన్ విమానాలు షేక్ మిస్కిన్ సమీపంలో యుద్ధ విరమణ శ్రేణి వెంబడుండగా కాంబ్రిలతను, రాకెట్లతోను కూల్చివేశారు.

ఈ సంఘటన స్థానిక కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగినదని, తమ విమానాలన్నీ సురక్షితంగా తిరిగి స్థావరాలకు చేరినవని అయన చెప్పాడు

సూయెజ్ కాల్వ సమీపంలో ఇజ్రాయెల్ దాడులు

అంతకుముందు సూయెజ్ కాల్వ దక్షిణ రంగంలో ఈజిప్టు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ విమానాలు నిన్న ఉదయం ఎనిగంటలకు దాడి చేశాయి.

దక్షిణ లెబనాన్‌పై దాడి

దక్షిణలెబనాన్‌లో గెరిల్లా స్థావరాలపై కూడా ఇజ్రాయెల్ జెట్ విమానాలు దాడి చేసినవి.

1967 లో ఎత్తు ఆసియా యుద్ధం జరిగినప్పటి నుంచి కూడా ఇప్పటికి 18 సిరియన్ యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఇజ్రాయెల్ అధికారులు చెప్పారు.

రష్యా వైఖరి పట్ల ఇబాన్ విమర్శ

జెరూసలేం, జనవరి 9 — ప్రసంద రాజకీయాలలో సోవియెట్ యూనియన్ పలుకుబడి పెంచడానికి అవకాశమిస్తూనే 1969లో జరిగిన పెద్ద పొరపాటని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబ్బా ఇదాన్ అన్నాడు.

ప్రసంగ యూదు కాంగ్రెసు కార్యవర్గం ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ ఎత్తు ఆసియా సమస్య పరిష్కారానికి వచ్చిన ప్రతిపాదనలను సోవియెట్ వ్యతిరేక వైఖరి ఇజ్రాయెల్ అమోదయోగ్యమైన పరిష్కారాన్ని కాదు అమోదించారన్న దాన్ని వివరాన్ని స్పష్టం చేసినవని అయన పేర్కొన్నాడు.

ఇజ్రాయెల్‌కు రహస్యంగా బ్రిటన్ నుంచి ట్యాంకులు

లండన్, జనవరి 9 — ఇజ్రాయెల్‌కు బ్రిటన్ దాదాపు 200 ట్యాంకులను రహస్యంగా సరఫరా చేసినదని, ఇంతే కాకుండా ఇజ్రాయెల్‌కు సైనిక సహాయానికి సంబంధించిన మరొక ఎత్తుగడకి కూడా బ్రిటిష్ ప్రభుత్వం అమోదించినదని కన్సర్వేటివ్ దినపత్రిక టైమ్ పేర్కొంటోంది.

1967 పోరాటం నుంచి ఇప్పటి వరకు ఇజ్రాయెల్‌కు బ్రిటన్ దాదాపు రెండువందల ట్యాంకులను సరఫరా చేసినట్టు ఆ పత్రిక పేర్కొంది.

ఫ్రెంచి విదేశాంగ మంత్రితో ఈజిప్టు రాయబారి చర్చలు

పారిస్, జనవరి 9— ఈజిప్టు రాయబారి మహమ్మద్ హఫీజ్ ఇస్మాయిల్ నిన్న ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ షుమన్‌తో కలుసుకున్నట్టు ఆరబ్ రిపబ్లిక్ దౌత్యవర్గాల వారు వెల్లడించారు.

బెంగుళూరులో దొంగనోట్ల ముఠా అరెస్టు

బెంగుళూరు, జనవరి 9 — గాంధీజీ ముద్రించిన కొత్త పది రూపాయల దొంగ నాణాలు, 10 పైసల రెప్లికా నాణాలను, రెండు రూపాయల కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారన్న అభియోగపై ఇద్దరు స్త్రీలతో సహా ముగ్గురిని ఏడుగురిని నేడిక్కడ అరెస్టు చేశారు.

శేషాద్రి నుంచి వచ్చిన ముఠా ఒకటి దొంగనాణాలు, కరెన్సీలను ముద్రిస్తున్నట్టు వచ్చిన ఆరోపణపై రాష్ట్ర రహస్య సమాచార శాఖ కొంతకాలంనుంచి పనిచేస్తున్నట్టు సి. ఐ. డి స్పెషల్ ఆఫీసరు శ్రీ బి. ఎ. రేవన్న చెప్పాడు.

ఇందిరా గాంధీ ప్రభుత్వ పతనానికి తీవ్రకృషి

ఎస్. ఎస్. పి. రాజకీయ తీర్మానంలో ప్రకటన

నిర్ణీత కాలంలో నిర్దిష్ట కార్యక్రమాన్ని అమలు జరిపే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూచన

కోయంబత్తూర్, జనవరి 9—

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం గతరాత్రి ఆమోదించిన రాజకీయ తీర్మానంలో కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, దాని స్థానంలో నిర్ణీతకాలంలో నిర్దిష్టమైన కార్యక్రమం అమలుకు కృషిచేసే ప్రభుత్వాన్ని స్థాపించడానికి కృషిచేయగలమని పేర్కొన్నారు. ఆ తీర్మానాన్ని వేటి ఉదయం పత్రికలవారికి విడుదల చేశారు.

అయితే ఆ తీర్మానంలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి వంపటక కృషి చేయాలనుని ఎక్కడా పేర్కొనలేదు.

ఈ తీర్మానానికి కార్యవర్గ సభ్యులు ముగ్గురు, బీహార్ ఎస్. ఎస్. పి లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ రామానంద్ తివారీ బీహార్ మాజీ మంత్రి శ్రీ రామనవరాత్ సింగ్, మిస్ పద్మావతి అమ్మాళ్ (యు.పి) తమ అసమ్మతి తెలియచేశారు.

బీహార్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు కృషి

బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటుకు పార్టీ చొరవ తీసుకోవాలని పేర్కొంటూ, బీహార్ ఎస్. ఎస్. పి. రాజకీయ తీర్మానంలో శ్రీ ఎస్. ఎం. జోషి మాట్లాడుతూ, ఆ రాష్ట్రంలో కాంగ్రెసు అధ్యక్షత్వం ప్రతిపక్షంగా వ్యవహరించిన పక్షంలో మిని-ప్రంట్ ప్రభుత్వ పతనాన్ని హర్షించడంలో తమ పాత్ర కి. ప్రతిపక్ష కాంగ్రెసు పరానికి మధ్య సహకార అవకాశాలు లేకపోలేదని తెలియజేశాడు.

సిండికేట్ కాంగ్రెస్ తనను ప్రతిపక్షంగా ప్రకటించుకున్నప్పుడు, దానితో కలిసి పనిచేయడానికి తాము సంసిద్ధం కాగలమని, అప్పుడు శ్రీ కామరాజ్‌తో, ఇతర వాయిదులలో తాము చర్చలు జరపగలమని శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు.

కేంద్రంలో ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని బలపరచడంలో గాని, పడగొట్టడంలో గాని తమ పాత్ర కి ఎటి అర్థ కలిగే కాని, కేరళలో ప్రభుత్వాన్ని కూల్చడానికి తాము కృషిచేస్తుంటమైనా శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

ప్రభుత్వ పతనాన్ని పొందించడానికి అత్యవసర తీర్మానం ఒక్కటే మార్గంకాదని అభిప్రాయపడినట్టు సమావేశంలో కొంత తీర్మానాల ద్వారా కూడా ప్రభుత్వాన్ని పడగొట్టవచ్చు నని మార్క్సిస్టు నాయకులు చెప్పారు.

భోపాల్ విద్యార్థుల సమ్మె విరమణ

భోపాల్, జనవరి 9—కడచిన రెండు రోజులుగా భోపాల్‌లో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ జరుపుతున్న ఆందోళనను విరమించడానికి కర్ఫ్యూలు విధించి విద్యార్థుల కార్యకరణ సంఘం పిలుపునిచ్చింది.

ఈ ఆందోళన సందర్భంలో కొన్ని దౌర్జన్యాలు జరిగాయి.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లాతో నిన్నరాత్రి విద్యార్థి ప్రతినిధివర్గం చర్చించి జరిపిన తర్వాత ఆందోళన విరమణను గురించి తెల్పుతూ ప్రకటన వెలువడింది.

ముఖ్యమంత్రి ఇచ్చిన కొన్ని హామీలను పురస్కరించుకొని ఆందోళనను విరమింపచేస్తున్నట్టు ఈ ప్రకటన వివరిస్తున్నది.

కొందరు విద్యార్థులపై ప్రస్తుతం కొట్టబడిన విచారణలో ఫీజు రేసులను ఉపసంహరించుకోవడమని విద్యార్థి ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

కాగా బుధవారం నుంచి స్థానిక కళాశాలలో విద్య చేస్తున్న దాదాపు సగం మంది విద్యార్థులు సగం తమ ఆందోళన విరమించి, తిరిగి తరగతులకు హాజరైనారు.

విద్య బంద్ జరిగిన తర్వాత నేటి ఉదయం నగరంలో తిరిగి ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

బంద్ సందర్భంలో జరిగిన అల్లరిలో పదిమంది విద్యార్థులు, 27 మంది పోలీసులు గాయపడ్డారు.

పరిశీలన కాలంలో అమలు జరిపే కార్యక్రమం ప్రాతిపదికపై బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా అడిగారు. ప్రతిపక్ష కాంగ్రెసుతో సహా అన్ని రాజకీయ పక్షాల మద్దతును కోరాలి.

ఏమైనా ఈ విషయంలో ఏ విధమైన జాతీయ కార్యవర్గం అనుమతికి లోబడి జరగాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఒక గడువులోపల నిర్ణీత కార్యక్రమాన్ని అమలుపరిచే ప్రాతిపదికపై ఉత్తరప్రదేశ్‌లో గుప్తా మంత్రివర్గాన్ని బలపరచాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. అయితే దానికి కూడా జాతీయ కార్యవర్గం అనుమతి ముందుగా పొందవలసి వుంటుంది.

తీర్మానంపై ఎస్. ఎస్ పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి మాట్లాడుతూ ఇలా అన్నాడు: ఈ తీర్మానంలో పేర్కొన్న పద్ధతి ప్రకారం

విజయవాడ అభివృద్ధికి ఆక్ట్రాయి పన్ను విధింపు

పౌర సన్మాన సభలో కౌన్సిల్‌కు గవర్నర్ శ్రీ ఖందూభాయ్ సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 8—

ఆక్ట్రాయి పన్నును పునరుద్ధరింప వలసినదిగా రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయిదేశాయి నేడు ఇక్కడ సూచించారు

పౌర సన్మానానికి గవర్నర్ జవాబు చెబుతూ ఆక్ట్రాయి పన్ను ద్వారా వచ్చే ఆదనపు ఆదాయాన్ని పెరుగుతున్న పట్టణ అభివృద్ధికి వినియోగించాలని అన్నారు.

రాష్ట్రం రెండవ ప్రధాన నగరంగా విజయవాడపట్టం విలసిల్లుతుందని, మనవంన్నమైన దెల్లాకు కేంద్ర భాగంలో వుండడంవల్ల ఈ పట్టణానికి మంచి భవిష్యత్తు వున్నదని అన్నారు.

దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా నగర అభివృద్ధికి చర్యలు గైకొనాలని, ప్రజాయం పంపులను పన్నుల సంఘాన్ని సమించి అదనపు వనరులను సమకూర్చాలని గవర్నరు కోరారు.

ప్రస్తుత మునిసిపాలిటీ ఆదాయం 95 లక్షలలో దాదాపు సగభాగం నీళ్ళపన్ను వేతనాలకిందే వ్యయమవుతున్నదని అన్నారు. నీళ్ళపంచి విస్తార్థ సేవ ద్వారా పట్టణాభివృద్ధికి దోహదం చేయవలసినదిగా ఆయన సూచించారు.

నగరాన్ని మరింత సుందరంగా చేయడానికి మురికివాడలు వంటి వాటిని పెంగ వీయకుండా తగుచర్యలు గైకొనాలని, పన్ను వృద్ధిగా మంచినీటి సరఫరా జరగడానికి ముదుగు పేటిపాడుదల సౌకర్యాలను అభివృద్ధి చేయాలి అయన కోరారు.

1921 లో దేశ స్వాతంత్ర్య పోరాటం పెరిగిందిన ఈ నగరం 1975 నాటికి కార్పొరేషన్ స్థాయికి చేరే అవకాశాలు కలవని అన్నారు.

తాము ఈ నగరానికి 1921 సంవత్సరంలో వచ్చామని అన్నారు. అహమ్మదాబాద్ పురపాలక సంఘంతో తమకు సుదీర్ఘ సంబంధం కలదని, అందుచేత కొన్ని అవసరాలు తాము అర్థం చేసుకోగలమని అన్నారు. పట్టణం ఒకప్రొదురిగా తాము మాట్లాడుతున్నామని అన్నారు. కొత్తా జిల్లాలను ఆదర్శవంతంగా పట్టణాన్ని కొనసాగుతూ అభివృద్ధిపరచాలని అయన విజ్ఞప్తి చేశారు.

పౌర సన్మానసభ మునిసిపల్ కౌన్సిల్ హాలులో ఎటి సాయంత్రం జరిగింది. చైర్మన్ డాక్టర్ గద్దె వెంకటరావు సన్మాన పత్రాన్ని సమర్పించి మునిసిపల్ కౌన్సిల్ తరపున గవర్నరుకు ఎరిదయం చేశారు.

విధానసభ వైస్ చైర్మన్ శ్రీ దేశ వాయి సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు.

లఘు పరిశ్రమల విక్రయ కేంద్ర భవనానికి శంకుస్థాపన

90 వేల రూపాయల వ్యయంతో తాబూ షీను అవరణ పర్యంగుపోయే విక్రయ కేంద్ర భవనానికి రాష్ట్ర గవర్నరు ఖందూభాయి దేశాయి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర శిల్పులు, తమ కళలను ప్రదర్శించి ఎగ్జిబిషన్ నిర్వహించి, అవి భవిష్యత్తు ఇందర భావాలను ఎతిచిపడుతు అన్నారు.

భారతదేశపు చేతివనులు ప్రపంచంలో గ్రగస్థానాన్ని వహించాయని అన్నారు. వస్త్రం, కలంకారీ, వస్త్రాలపై అద్దు పనులు, పంచలోహపు పనులు అవి ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందినవని అయన అన్నారు.

రెండు వేల సంవత్సరాల క్రితం పొందిన అర్థ కళలను నేటికి యథాతథంగా నిలుపుకోగలిగి వుండడం ఈ అభివృద్ధిగా మంచిదేనని సరఫరా జరగడానికి ముదుగు పేటిపాడుదల సౌకర్యాలను అభివృద్ధి చేయాలి అయన కోరారు.

1921 లో దేశ స్వాతంత్ర్య పోరాటం పెరిగిందిన ఈ నగరం 1975 నాటికి కార్పొరేషన్ స్థాయికి చేరే అవకాశాలు కలవని అన్నారు.

తాము ఈ నగరానికి 1921 సంవత్సరంలో వచ్చామని అన్నారు. అహమ్మదాబాద్ పురపాలక సంఘంతో తమకు సుదీర్ఘ సంబంధం కలదని, అందుచేత కొన్ని అవసరాలు తాము అర్థం చేసుకోగలమని అన్నారు. పట్టణం ఒకప్రొదురిగా తాము మాట్లాడుతున్నామని అన్నారు. కొత్తా జిల్లాలను ఆదర్శవంతంగా పట్టణాన్ని కొనసాగుతూ అభివృద్ధిపరచాలని అయన విజ్ఞప్తి చేశారు.

పౌర సన్మానసభ మునిసిపల్ కౌన్సిల్ హాలులో ఎటి సాయంత్రం జరిగింది. చైర్మన్ డాక్టర్ గద్దె వెంకటరావు సన్మాన పత్రాన్ని సమర్పించి మునిసిపల్ కౌన్సిల్ తరపున గవర్నరుకు ఎరిదయం చేశారు.

విధానసభ వైస్ చైర్మన్ శ్రీ దేశ వాయి సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు.

చండీఘర్ సమస్యపై ప్రజాభిప్రాయ సేకరణ

పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రేమ్‌చంద్ వర్మ సూచన

సిమ్లా, జనవరి 9— చండీఘర్ రాజధాని సమస్యను నిర్ణయించడానికి ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ ప్రేమ్‌చంద్ వర్మ నేడు సూచించారు.

పంజాబ్ ప్రభుత్వంలో బాధ్యతగలవారు ఇటీవల చేస్తున్న ప్రకటనలను అయన ఖండించారు.

తిరుగుబాటు జరగగలదని, సైన్యంలో శిక్షణ పైకొంగగలదని చేసే బెదిరింపులను ప్రతి ఒక్కరు ఖండించాలని అయన అన్నారు.

భాషా ప్రాతిపదికన సామ్యం దృష్ట్యా దాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం రాదని, కేంద్ర ప్రభుత్వం అక్కడ అధికారి వుండాలని శ్రీ వర్మ సూచించారు.

మంత్రుల పర్యటనపై పరిమితి విధించాలని, ఏ మంత్రి నెలలో పది రోజులకంటె ఎక్కువ కాలం పర్యటించరాదని శ్రీ వర్మ సూచించారు.

ఢిల్లీలో హరియానా ఎం. పి. నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, జనవరి 9 — చండీఘర్‌ను హరియానా రాష్ట్రానికి కేటాయించాలని ఎం. పి. చౌధురి రణధీర్‌సింగ్ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి మూడు రోజులు అయింది.

అయన ఎనిమిది పౌనుల బరువు కోల్పోయినట్టు డాక్టర్లు ప్రకటించారు.

కేంద్ర మంత్రులు, హరియానా మంత్రులు, పార్లమెంట్ సభ్యుల పక్షంగా పెక్కుమంది అయనను సందర్శించి ఎరామర్శించి వెళుతున్నారు.

బ్రిటిష్ రక్షణ మంత్రి హెడ్‌రస్ నేపాలులో మూడురోజుల పర్యటనకు ఎనిమిదవ తేదీన ఇక్కడకు వచ్చారు.

చంద్రునిలో నీటి ఉనికిపై శాస్త్రజ్ఞుల మీమాంస

న్యూ ఢిల్లీ, జనవరి 8 — చంద్రగోళంలో కడు స్వల్పంగా నీళ్ళు వుండే అవకాశం వున్నదని కొందరు శాస్త్రజ్ఞులు వాదిస్తున్నారు.

అయితే, ఈ వాదనను మరి కొందరు త్రోసివుచ్చుతున్నారు. వీరిలో నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ హెరాల్డ్ సి. ఉరే కూడా వున్నారని అమెరికా సమాచార శాఖ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

అపోలో-11 పేకరించిన నమూనాలలో ప్రతి పదింటిలో భాగాలలో 20 భాగాలలో హైడ్రోజన్ వాయువున్న ధాయలు గోచరిస్తున్నటుగా సునిశిత పరిశీలన వల్ల తెలిసిందని కాలిఫోర్నియాలోని పెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ శామ్యూల్ ఎపిస్టిన్ పేర్కొన్నారు.

అయన నిన్న హ్యూస్టన్‌లో అపోలో-11 చంద్రతత్వ శాస్త్ర సభలో మాట్లాడుతూ మొత్తంమీద చంద్రునిలో నీరువుందే అవకాశం వున్నదని అని, అయితే కనుగొనబడిన హైడ్రోజన్ బహుశా ప్రాయికంగా ఉదజని పొర వాయువులకు సంబంధించినదని, ఆ ఉదజని పొర వాయువులు సూర్యుని నుంచి వస్తూ అపోలో-11 నమూనాలకు అంటుకొని వుండవచ్చునని వివరించాడు.

వ్యోమ వాతావరణం విర్మించే వాసాకు చెందిన డాక్టర్ డి. ఎమ్. మెకాయ్, అయన సహచరులు మాట్లాడుతూ, నమూనాలలో మైకా ఖనిజం, ఆంఫిబోల్, ఆర్థోసైట్‌లు కనుగొనబడినాయని తెలియజేశారు.

చంద్రగోళం చిగువ మంది వీరు పైకి ఉనికి అవకాశంతోపాటు నీటి ఉత్పత్తికి సంబంధించిన పెక్కు సిద్ధాంతాలు కలవని అమెరికన్ చంద్రగోళ సిద్ధాంతకర్తలను ఏర్పరుచుకున్నారైన డాక్టర్ యూరే పేర్కొన్నారు

అయితే చంద్రగోళంపైగల పెద్ద మైదానాల యదార్థ స్వరూపాలను చిత్రీకరించడానికి ఇంకనిక్ యాత్రికులు "ఎంబర్ ఆఫ్ బిగ్ మేర్స్" దిగాలని మాత్రం డాక్టర్ యూరే ప్రతిపాదించలేదు.

మూడు మూడు జరుగబోయే అపోలో యాత్రలలో చంద్రునిలో ఎగుడు దిగుడు ప్రాంతాలు కేటర్లలోనే అపోలో దిగాలని, మైదానాలలో మాత్రం కాదని నిర్ణయం జరిగింది.

"ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వం కావాలి"

తారకేశ్వరి సూచన

బొంబాయి, జనవరి 9—

సమర్థమైన పరిపాలనకు ఇండియాకు ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వం కావాలని ప్రతిపక్ష కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి తారకేశ్వరి సిన్హా సూచించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవల ఆకస్మికంగా గైకొన్న నిర్ణయాలవల్ల, పార్టీలలో గల బలహీనతవల్ల పార్లమెంటరీ వ్యవస్థ దెబ్బతిన్నదని ఆమె చెప్పారు. దీని పరిణామంగా ఈనాడు పార్లమెంటరీ యంత్రాంగం పూర్తిగా పతనమైనదని, దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని శ్రీమతి సిన్హా చెప్పారు.

బొంబాయి ప్రదేశ్ యువజన కాంగ్రెసు వారు ఏర్పాటుచేసిన పత్రికా గోష్ఠిలో ఆమె పై విధంగా చెప్పారు.

పార్లమెంటరీ వ్యవస్థ ఎల్లప్పుడూ కొంతమంది వ్యక్తుల కిందికి లొంగిపోవలసి వస్తుందని, దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగ సమర్థతకు దెబ్బతాటలుతున్నదని ఆమె అన్నారు.

ప్రజల ఎన్నుకొన్న ప్రెసిడెంట్ అట్టి వ్యక్తికి లొంగవలసిన అవసరం వుండబోదని ప్రభుత్వ కార్యనిర్వహణ విధానాన్ని పరిస్థితులకు అనుగుణంగా పటిష్టం చేయవచ్చునని అయన అన్నారు.

కేంద్రంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలో ఏ పార్టీ లేనప్పుడు రాజ్యాంగ సంక్షోభం ఏర్పడవచ్చునని ఆమె చెప్పారు. ఈ పరిస్థితిలో ఏ పార్టీ కూడా శ్రద్ధ చూపకపోవడం శోచనీయమని శ్రీమతి సిన్హా చెప్పారు.

త్వరలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని తాను భావించడంలేదని శ్రీమతి సిన్హా చెప్పారు.

ఆదాయం పన్ను సమస్యల పరిశీలనకు నిపుణుల కమిటీ

ఫిబ్రవరిలో నియమించే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 8—

పన్నులు, వాటి బకాయిల వసూళ్ళు, ఎగవేత, గుప్తధనం సమస్యల పరిశీలనకు ఫిబ్రవరి రెండవ వారంలో ఒక నిపుణుల కమిటీ నియామకం జరుగగలదని తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రిత్వశాఖ ఆ కమిటీ బాధ్యతలను నిర్ధారిస్తున్నది. ఆ కమిటీలో ఎవరిని నియమించాలో కూడా ఆలోచిస్తున్నది. అందులో పన్నులు, వ్యాయ సంబంధమైనసమస్యలలో నిష్ణాతులైనవారు, ఆర్థిక శాస్త్రవేత్తలు వుంటారు.

పన్నుల వసూళ్ళ పరిస్థితి మెరుగుపరచే నిమిత్తం నిర్బంధ యంత్రాంగాన్ని అభివృద్ధి చేసే విషయంలో తగిన సిఫారసులు చేయడానికి తొలుతగా చిన్నతరహా కమిటీని ఏర్పరచాలన్న ఉద్దేశంతో చేసిన ప్రయత్నం గుప్తధనానికి చెందిన సమస్యల పరిశీలన జరిపే నిర్దిష్ట బాధ్యతతోపాటు ఇతర బాధ్యతలు వహించే విస్తృత పరిధిని ఏర్పాటుకు దారితీసింది.

ఆదాయం, సంపద పన్నులను ఎగవేసే వారికి శిక్షను మోటికి నూరుశాతం, రెండు వందల శాతం చొప్పున పంచడంతో సహా కడదిన మూడు సంవత్సరాల కాలంలో గైకొన్న చలనశీలమైన చర్యలను ఈ కమిటీ సమీక్షిస్తుంది.

రెండు వేల కోట్ల రూపాయల మేరకు ఆదాయపు పన్నుల ఎగవేత జరుగుతున్నట్టు అనధికార అంచనాలున్నా అధికార అంచనాలు మాత్రం లభించడంలేదు.

1968 ఏప్రిల్-సంవత్సరం మధ్యగత ఎనిమిది నెలలు ప్రత్యక్ష పన్నుల వసూలులో చెప్పుకొనతగిన అభివృద్ధి కన్పించింది. కడదిన సంవత్సరంలో పరిగణిస్తే వ్యవసాయేతర పన్ను కాలంలో ఆదాయం పన్ను వల్ల 60 కోట్లు, సంపద పన్నుపై 61 కోట్లు వసూలు అయింది.

ఆదాయం పన్నుకు బడ్జెట్ అంచనా 888 కోట్ల 60 లక్షలు, సంపద పన్ను అంచనా 12 కోట్లు.

పన్నుల వసూళ్ళలో చెప్పుకొనతగిన అంశం ఏ 1969 నవంబర్ ఆఖరువరకు తొమ్మిది కోట్ల ఆదాయం పన్ను వసూలు అయింది. సంపద పన్ను చెల్లించే వారి సంఖ్య లక్ష 12 వేల మంది నుంచి లక్ష 32 వేల మందికి పెరిగింది.

ప్రత్యక్ష పన్నుల కేంద్ర మండలి రెండవ పన్నుల వసూళ్ళ ఉత్సవం జరపాలని నిర్ణయించింది.

శేరళలో జనవరి ఒకటవతేదీ నుంచి మార్క్సిస్టులు భూములను అక్రమంగా ఆక్రమించుకొన్న సందర్భంలో, కొబ్బరి కాయలను కొట్టివేసిన సందర్భంలో పోలీసులు మొత్తం 308 కేసులను నమోదుచేసి పట్టుకొనినట్టు తిరువనంతపురం వార్త.

విజయవాడలో కొట్లాట

ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 8— నిన్నటి కార్మికుల సంఘాలు చెందిన రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఆదుగురు గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఒక వ్యక్తి మృతి చెందాడు.

ఆర్. టి. సి. బస్సుస్టాండ్ వద్ద జరిగిన కొట్లాటలో పోరాడుతు వ్రేళ్ళగా వాడాడు.

ఎరు చిన్న కొట్లాటలు కూడా నష్టం జరిగింది. ఒక కిల్లి దుకాణం దోచుకొన్నట్టు తెలుస్తున్నది

మూడవ నెంబరు పోలీసు స్టేషన్‌కు చెందిన సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ రామమోహనరావు గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్పించి, దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ కె. కె. షా జనవరి ఎనిమిదవ తేదీన మాట్లాడుతూ, గ్రామప్రాంతాల నుంచి ఉద్యోగాలకు ప్రజల వలసను నిరోధించడానికి తక్షణ చర్యలను తీసుకొనాలని రాష్ట్రాలకు సూచించినట్టు మద్రాసు వార్త.

కడలూరు మునిసిపల్ ఉపాధ్యక్షుడిని జనవరి ఎనిమిదవ తేదీన చెయిర్మన్ అత్యర్థనపై కౌన్సిల్‌హాలు నుంచి పోలీసులు తోసి గిందినిలు తెలుస్తున్నది

కాంగ్రెసు ఎన్నికల చిహ్నం

ప్రతిపక్ష కాంగ్రెసుకు ఎలక్షన్ కమిషన్ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 8— పార్టీ సభాకం ఎన్నికల చిహ్నం కేటాయించడం గురించి తమ వాదనను తెలియజేయవలసిందిగా ప్రతిపక్షం కాంగ్రెసును ఎలెక్షన్ కమిషన్ కోరడం జరిగింది.

ఎలెక్షన్ కమిషన్ ప్రతిపక్ష కాంగ్రెసు కార్యదర్శికి, కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రానసలేఖ ప్రతిని కూడా పంపించి. ఎన్నికల చిహ్నం తమకు కేటాయించాలని శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు.

ఎన్నికల చిహ్నాన్ని ఇరువర్గాల వాదన పరిశీలన తరువాత కేటాయించడం జరగగలదని ఆ లేఖలో తెలిపారు.

ఇండియా సింహళం దేశాల సమష్టి కృషి

కొలంబో, జనవరి 8— ఇండియా సింహళం దేశాలు తమ విత్తాలను, అనుభవాలను ఎరస్పరం తెలియజేసుకొనాలని, ఆ విధంగా అభివృద్ధి కృషిని సుగమంచేసుకొనవచ్చునని భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి రాత్రి ఇక్కడ అన్నారు.

గత చరిత్రలో ఉభయ దేశాలు సమసిగా గల ఉదాత్తమైన పారంపర్యం స్వాతంత్ర్య పోరాటం కాలంలో పోషింపబడిందని, ఇరువురి దేశాల సంబంధాలను పరిరక్షించిందని శ్రీ గిరి అన్నారు.

రాష్ట్రపతి శ్రీ గిరి నేటి రాత్రి తన గౌరవార్థం గవర్నర్ జనరల్ ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ, ఈ సుందరమైన దేశానికి తన పర్యటన సింహళ దేశ ప్రజల పట్ల భారత ప్రజలకుగల ఉమ్మడ్యాభావానికి పునరుద్ధాటనమని అన్నారు.

కడలూరు మునిసిపల్ ఉపాధ్యక్షుడిని జనవరి ఎనిమిదవ తేదీన చెయిర్మన్ అత్యర్థనపై కౌన్సిల్‌హాలు నుంచి పోలీసులు తోసి గిందినిలు తెలుస్తున్నది

నిమ్నజాతుల ఉద్ధరణపై తెనాలిలో గోష్ఠి

వర్ణ వ్యవస్థ నిర్మూలనకు కులాంతర వివాహాలు

ఇందుకు ప్రభుత్వం చొరవచూపాలని

విషయనిర్ణయ సభలో శ్రీ ఇన్నయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, జనవరి 8—

వర్ణాంతర వివాహాలు స్వయంగా వర్ణ వ్యవస్థ నిర్మూలించలేవని, ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపించాలని శ్రీ ఇన్నయ్య నిమ్నజాతుల ఉద్ధరణపై జరుగుతున్న గోష్ఠి విషయ నిర్ణయ సభలో నేడు సూచించారు.

నిమ్న ప్రాంతమైన ఈ గోష్ఠిలో అయన ప్రసంగిస్తూ రాష్ట్రాంగంలో పేర్కొనబడిన విషయాలకు, సమాజంలోని యదార్థ పరిస్థితులకు గల విపరీత వ్యత్యాసాన్ని వివరించారు.

"అలహీనవర్గాలు" అన్న మాటను నిత్యం వింటుండం కష్టమని ప్రొఫెసర్ అయ్యన్నపేట్ చెప్పారు.

విద్యాసంస్థలలో వివక్షతా వైఖరులను స్వస్తిపలకాలని అయన అన్నారు.

కంటికడవ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఖరిని ఆయన విమర్శించారు.

షెడ్యూల్డు కులాల వెనుకబడినతనం నిర్మూలనకు ఆర్థిక పరిస్థితి పరిగణనలోకి తీసికొనవలసి. సమాజంలో వారిస్థానాన్నే లక్ష్యించాలని శ్రీ బోయి భీమన్న అన్నారు.

సాయంత్రం "ఆర్థిక, సామాజికవ్యవస్థ బలహీనవర్గాలు" అన్న అంశంపై చర్చ జరిగింది. దీనికి డాక్టర్ పి. లక్ష్మన్న అధ్యక్షత వహించారు.

ప్రొఫెసర్ ఎం. వి. మూర్తి, శ్రీ బంకా బిహారీదాస్, ప్రొఫెసర్ శ్రీనివాసన్, ప్రొఫెసర్ పార్వతమ్మ, శ్రీయుతులు హెచ్.ఎల్. పాత్, కె. వి. కృష్ణచెటి, కె. జి. కృష్ణమూర్తి, టి.ఆర్. కృష్ణ, జి. ఎన్. ఆర్. రాజు, కె. ఎం. రావు, పి. వీరభద్రమ్ ప్రభృతులు తమ ప్రసంగ వ్యాసాలు చదివారు.

భారత రాష్ట్రాంగంలో నిమ్నజాతుల సముద్ధరణకు గల అవకాశాలను శ్రీ త్రిపాఠి పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్థిక స్వాతంత్ర్యం ఏర్పడిన రాష్ట్రాంగ విహిత సామ్యవాదం భవిష్యత్తులో రూపొందించుకొనవచ్చునని అయన చెప్పారు.

వెనుకబడిన తెగలవారిపట్ల శ్రద్ధవహించాలని ప్రొఫెసర్ ఎం. వి. మూర్తి పేర్కొన్నారు.

ప్రొఫెసర్ పార్వతమ్మ తమ ఉపన్యాసంలో అగ్రశ్రేణికులకు, తక్కువ కులాలకుగల అంతరాలను వివరించారు.

వెనుకబడిన వర్గాల రక్షణకు ఎన్నబడ్డ సేవా సంస్థలు ముందుకు రావాలని సూచించారు.

త్రిసియన్ మినహరిపై వస్తున్న విమర్శలను అమె ఖండించారు.

భారత మహిళల స్థితి ఎలా అమె అందోళనను వ్యక్తపరచారు.

యు. పి. పరిస్థితి

శ్రీ గుప్తా స్థానంలో కొత్త నాయకుని ఎన్నికకు కాంగ్రెసు పార్టీ సమావేశం

లక్నో, జనవరి 9—

శ్రీ సి. బి. గుప్తా స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనడానికి జనవరి 20 వ తేదీన జరగనున్న సమావేశానికి పార్టి నుంచి బహిష్కరించిన వారిని మినహాగా తక్కినఅందరు కాంగ్రెసు లెజిస్లేటర్లను ఆహ్వానిస్తున్నట్టు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి నే దిక్కడ తెలియజేశారు.

శ్రీ త్రిపాఠి విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలోని మొత్తం 212 మంది కాంగ్రెసు సభ్యులలో 24 మందిని, శాసన మండలిలోని 67 మంది సభ్యులలో 12 మందిని పార్టి నుంచి బహిష్కరించినట్లు వెల్లడించారు.

కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఆరీఫ్ కాంగ్రెసు లెజిస్లేటరుకు ఒకలేఖ వ్రాస్తూ, పార్టీ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు. కాంగ్రెసు నుంచి చీలిపోయిన వర్గంవల్ల విశ్వాసంగల సభ్యులు సమావేశానికి హాజరు కాకూడదు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితిని పర్యవేక్షించడానికి కాంగ్రెసు లెజిస్లేటరు, పార్లమెంట్ సభ్యుల సమావేశాన్నికూడా ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ త్రిపాఠి ప్రకటించారు.

గుప్తా నాయకత్వానికి ఇప్పటి మైనారిటీ ప్రభుత్వాన్ని కూల్చడానికి అనుసరించిన మార్గాలను ఈ సమావేశం సమీక్షించగలదని అయన చెప్పారు.

మొత్తం రాష్ట్రానికి అయిదు జోనల్ కమిటీలను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ త్రిపాఠి ఏర్పాటుచేశారు. ప్రతి కమిటీకి ఒక జోనల్ కన్వీనర్ వుంటారు. ఈ కమిటీలో పార్టి లెజిస్లేటరు పార్లమెంట్ సభ్యులు, జిల్లా, నగర కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు సభ్యులుగా వుంటారు

ఈ కమిటీలు తమ ప్రాంతం ఆర్థిక సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగు సూచనలు చేయవలసి వుంటుంది.

యువజన, మహిళా విభాగాలను కూడా శ్రీ త్రిపాఠి పునర్వ్యవస్థీకరించారు.

పెనూను యూనివర్సిటీ సెనెట్ జనవరి ఎనిమిదవ తేదీన జరిగిన సమావేశంలో ఈ నెల నుంచి కరస్పాండెన్స్ కోర్సును ప్రారంభించాలన్న ప్రతిపాదనను ఆమోదించింది.

"ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వం కావాలి"

తారకేశ్వరి సూచన

బొంబాయి, జనవరి 9—

సమర్థమైన పరిపాలనకు ఇండియాకు ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వం కావాలని ప్రతిపక్ష కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి తారకేశ్వరి సిన్హా సూచించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవల ఆకస్మికంగా గైకొన్న నిర్ణయాలవల్ల, పార్టీలలో గల బలహీనతవల్ల పార్లమెంటరీ వ్యవస్థ దెబ్బతిన్నదని ఆమె చెప్పారు. దీని పరిణామంగా ఈనాడు పార్లమెంటరీ యంత్రాంగం పూర్తిగా పతనమైనదని, దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని శ్రీమతి సిన్హా చెప్పారు.

బొంబాయి ప్రదేశ్ యువజన కాంగ్రెసు వారు ఏర్పాటుచేసిన పత్రికా గోష్ఠిలో ఆమె పై విధంగా చెప్పారు.

పార్లమెంటరీ వ్యవస్థ ఎల్లప్పుడూ కొంతమంది వ్యక్తుల కిందికి లొంగిపోవలసి వస్తుందని, దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగ సమర్థతకు దెబ్బతాటలుతున్నదని ఆమె అన్నారు.

ప్రజల ఎన్నుకొన్న ప్రెసిడెంట్ అట్టి వ్యక్తికి లొంగవలసిన అవసరం వుండబోదని ప్రభుత్వ కార్యనిర్వహణ విధానాన్ని పరిస్థితులకు అనుగుణంగా పటిష్టం చేయవచ్చునని అయన అన్నారు.

కేంద్రంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలో ఏ పార్టీ లేనప్పుడు రాజ్యాంగ సంక్షోభం ఏర్పడవచ్చునని ఆమె చెప్పారు. ఈ పరిస్థితిలో ఏ పార్టీ కూడా శ్రద్ధ చూపకపోవడం శోచనీయమని శ్రీమతి సిన్హా చెప్పారు.

త్వరలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని తాను భావించడంలేదని శ్రీమతి సిన్హా చెప్పారు.

గౌహతి సమీపంలో రైలు ప్రమాదం

పెట్టెలు తలక్రిందులుకాగా ఆరుగురికి తీవ్రగాయాలు

గౌహతి, జనవరి 8— నేటి సాయంత్రం ఇక్కడకు 80 కిలోమీటర్ల దూరంలోవున్న కైతరకూదివద్ద గౌహతి-లంకో మెయిల్‌కు చెందిన రెండు ప్యాసింజర్ పెట్టెలు తలక్రిందులైనందువల్ల. నాలుగు పెట్టెలు ఆరుగురికి తీవ్ర వట్టలు తప్పినందువల్ల ఈశాన్య రైల్వే గాయాలు తగిలినట్టు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ప్రివీపర్సుల రద్దు సమస్యపై సంప్రతింపులలో ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, జనవరి 8—

ప్రివీపర్సుల రద్దు సమస్యపై మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులకు, కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు మధ్య నేడు జరిగిన సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడింది.

సంప్రతింపుల ద్వారా ఉభయపక్షాలకు ఆమోదయోగ్యమైన ఒప్పందం సాధించడానికి శ్రీ చవాన్ కృషిచేస్తున్నారు.

ప్రివీపర్సులను, ఇతర రాజ్యాలు వున్న ప్రత్యేక వసుపాయాలను రద్దుచేయాలని, ఇందుకు రాజ్యాంగం సవరణ తీసుకురావాలని కేంద్ర మంత్రివర్గం నేడు గైకొన్న నిర్ణయం గురించి శ్రీ చవాన్ మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులకు తెలిపారు.

రాజ్యాంగం సవరణలేకుండా ఈ సమస్యపై ఒప్పందానికి రావచ్చుగదా అని మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ జవాబు చెబుతూ. "రాజ్యాంగం సవరించడం ప్రభుత్వం అభిమతము" అని అన్నారు.

శ్రీ చవాన్‌తో తిరిగి సంప్రతింపులు జరుపుతారా అని అడిగిన ప్రశ్నకు మాజీ సంస్థానాధీశుల ప్రతినిధి జవాబు చెబుతూ అట్టి ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని అయితే తిరిగి సమావేశం జరగబోదని తాను చెప్పగలనని అన్నారు.

బరోడ మహారాజు, భోపాల్ బేగం, దర్బంగ మహారాజ నేటి చర్చలలో మాజీ సంస్థానాధీశుల తరపున పాల్గొన్నారు.

సమావేశం ప్రారంభంలో మాజీ సంస్థానాధీశులలో అస్పటి ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందాలను గురించి వివరించారు

ఆ ఒప్పందాలను గురించి ఈ దశలో చర్చించడం తగదు ప్రయోజనం లేదని శ్రీ చవాన్ అన్నారు. ఈ ఒప్పందాలు వ్యక్తిగతమైన కాంట్రాక్టులు లేదని, రాజకీయ పరిష్కారానికి సంబంధించినవని శ్రీ చవాన్ ఎవరించారు.

ప్రివీపర్సులను రద్దుచేయడం గురించి పార్లమెంటు ప్రజల అభిప్రాయాలను గురించి శ్రీ చవాన్ వివరించారు.

ప్రభుత్వం వైఖరి అమలులో మాజీ సంస్థానాధీశుల సహకారాన్ని శ్రీ చవాన్ కోరారు.

ప్రివీపర్సుల విషయంలో చేసుకొనే ఒప్పందాలు పార్లమెంటు ఆమోదానికి సమర్పించాలని శ్రీ చవాన్ వివరించారు.

తుదినిర్ణయంగా పార్లమెంటు చేసుకుందని శ్రీ చవాన్ వివరించారు

ప్రయివేట్ రంగంలో మిగిలిన బ్యాంకులు క్రమేణా జాతీయం

కేంద్ర అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఖాడిల్కర్ వెల్లడి

కలకత్తా, జనవరి 8—

క్రమంగా ప్రయివేట్ రంగంలోగల చిన్న బ్యాంకులు జాతీయం చేయబడగలవని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నే దిక్కడ ప్రకటించారు.

సమకాలీన సమస్యల భారతీయ మండలి, ఆర్థిక వ్యవహారాల అధ్యయన కేంద్రం సంయుక్త సమావేశంలో ప్రసంగించిన తరువాత ఒక విలేకరుల సమావేశంలోనూ పరిపాలనా సంబంధమైన సమస్యలతో సహా పెక్కు కారణాలవల్ల బ్యాంకుల జాతీయకరణ 14 మేజర్ బ్యాంకులకే పరిమితం చేయబడింది. అయితే, దీనిఅర్థం ఎలాగ పేట్రంగంలో వి జాతీయంకావు బ్యాంకులు ఇక ఎన్నటికి జాతీయం కాకుండా వుంటాయని అర్థంకాదని అన్నారు.

మరొక ప్రశ్న

ఉన్నత పాఠశాలలకు చవుక ధరలలో సైన్సు పరికరాలు

పథకానికి అమెరికా సంస్థ ఆర్థిక తోడ్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 9— విద్యా రంగంలో రెండు పథకాలను ఉన్నత పాఠశాలలకు చవుక ధరల సైన్సు పరికరాలు తయారీ మెకానికల్ ఇంజినీరింగ్ రంగంలో పాలిటెక్నిక్ అధ్యాపకులందరికి శిక్షణను, సంవారి ఆర్థిక తోడ్పాటు నివ్వడానికి అమెరికా జాతీయ సైన్స్ ఫౌండేషన్ సంస్థ అంగీకరించింది.

గత వారం అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన సాంకేతిక విద్యాశాఖ డైరక్టర్ శ్రీ టి. ఆర్. దాస్ విన్న ఇక్కడ తుదివివరాలను విలేకరులకు తెలియచేశారు.

మూడు నెలల పర్యటన కాలంలో శ్రీ దాస్ 15 నగరాలు, పది విశ్వవిద్యాలయాలు, 12 కమ్యూనిటీ కళాశాలలను, అనేక ఉన్నత పాఠశాలలను సందర్శించారు.

చవుక ధరల సైన్సు పరికరాలు తయారీని పరిశీలించినట్లు, వాటిని మూడు కేంద్ర నాణ్యత పాలిటెక్నిక్ సంస్థల ప్రయోగాత్మక ప్రాతిపదికపై తయారు చేయాలని సంకల్పించినట్లు ఆయన వెల్లడించారు.

రెండవ పథకానికి సంబంధించి, హైదరాబాద్‌లో నాణ్యత నెలకొలుపు శిక్షణ కార్యక్రమం ముగ్గురు పాలిటెక్నిక్ లెక్చరర్ల బృందాన్ని అమెరికా జాతీయ సైన్స్ ఫౌండేషన్ సంస్థ ఎంపికచేసింది.

ఈ విషయం బృందం వచ్చే జనవరిలో హైదరాబాదు చేరుతుందని భావిస్తున్నారు.

హెచ్.ఎం.టి. వర్కర్ల నిరవధిక సమ్మె

అత్యధిక సంఖ్యాకులు పాల్గొన్నట్లు

ప్రధాన కార్యదర్శి వెల్లడి

హైదరాబాద్, జనవరి 9— ప్రభుత్వ యాజమాన్యానగల హిందుస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ (హెచ్. ఎం. టి) వర్కర్లు ఇంజనీరింగ్ వేతనాలు అదనపు అనుబంధాలు, బోనస్ చట్టం కింద బోనస్ చెల్లించాలని, క్రమశిక్షణా చర్యలన్నిటిని రద్దుచేయాలని కోరుతూ నిన్న నిరవధిక సమ్మె ప్రారంభించారు.

హెచ్. ఎం. టి. వర్కర్లు, ఏబ్బంది సంఘం (ప్రధాన కార్యదర్శి మాటామంతా. 14 సంవత్సరాల వర్కర్లు 98 శాతం. అదేవిధంగా ఏబ్బంది సిబ్బంది, మూడు వైపర్లలో అధిక సంఖ్యాకులు సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు.

వివాద పరిష్కారానికి కార్మిక శాఖ ఏర్పాటుచేసిన అధికారులు, ఉద్యోగ సంఘ విధుల సంయుక్త సమావేశం ఫలం కాలేదు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం స్థానంలో కొత్త శాసనం చేయరాదని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు మద్రాసు వార్త.

తెలంగాణాలో నాల్గు పంచదార ఫ్యాక్టరీలు

త్వరలో నెలకొల్పనున్నట్లు

మంత్రి శ్రీ భగవంతరావు వెల్లడి

హైదరాబాద్, జనవరి 9— తెలంగాణాలో త్వరలో నాలుగు పంచదార మిల్లులను నెలకొల్పగలదనిటు రాష్ట్ర సహకార పరిశ్రమల మిల్లుల మంత్రి శ్రీ ఎం భగవంతరావు నేడు ప్రకటించారు.

ఈ నాడుగింటిలో మూడు సహకార రంగంలోను, నాల్గవది ప్రైవేట్ రంగంలోను నెలకొల్పబడుతుందని ఆయన వివరించారు.

మిర్యాలగూడ, బోధన్, ఆలంపూర్‌లలో సహకార మిల్లుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు, ప్రభుత్వ రంగంలో ఫ్యాక్టరీ నహీ బాదర్‌లో నెలకొల్పబడుతుందని శ్రీ భగవంతరావు పేర్కొన్నారు.

సహకార రంగంలో ప్రతి ఫ్యాక్టరీకి రెండున్నర కోట్ల రూపాయల అప్పులు అవుతుందని, మూల ధనంకింద చెరకు ఉత్పత్తిదారులు అవసరమైన అనుమతి ఇవ్వాలని మంత్రి తెలిపారు.

సహకార రంగంలో ప్రతిపాదించిన ఫ్యాక్టరీ - అయిదు కోట్ల రూపాయల అప్పులతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు.

తమిళనాడులో ఆహారధాన్యాలపై కంట్రోల్సు రద్దు

ఆంధ్రవాణిజ్య మండలి హర్షం

మద్రాసు జనవరి 9 — ఆహార ధాన్యాలపై కంట్రోల్సు తొలగించడానికి తమిళనాడు ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పట్ల ఆంధ్ర వాణిజ్య మండలి నిన్న హర్షం ప్రకటించింది.

మండలి అధ్యక్షులు శ్రీ రసీకలాల్ మేహతా ఒక ప్రకటనలో... ఇది పాహబోలీ పరిస్థితి అని మొత్తం దేశం దృష్టిని ఆకర్షించగలదని, తమిళనాడు మార్గదర్శకత్వాన్ని మరొకసారి ఇతరులు చేసుకోగలరని పేర్కొన్నారు.

ధాన్యమైన ఆహారధాన్యాలను సరసమైన ధరలకు అన్ని కాలాలలో విరివి యోగదారులకు సరఫరా అయ్యేలాగు చూసే దాన్యత వర్తకులపై కలదని శ్రీ మేహతా వివరించారు.

శ్రీ వీరయ్య చౌదరి మృతికి సంతాపం

విజయవాడ, జనవరి 9— ఇక్కడి శ్రీ విజయదుర్గ సంగీత విద్యాలయ యాజమాన్యాన మొన్న ప్రఖ్యాత సంగీత విద్వాంసులు, "దానోద్దీపక గాయక శిఖామణి" శ్రీ మద్వాకపాటి వీరయ్య చౌదరి సంస్మరణార్థం సంతాప సభ జరిగినది.

సభకు శ్రీ పోలేటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ బోలవరపు రామచంద్రరావు, సుహృదేవు రాధాకృష్ణరావు, కొమర్రాజు ప్రకాశరావు శ్రీ వీరయ్యచౌదరి గుణగణాలను, విద్వత్తును కొనియాడుతూ ఉపన్యసించారు.

సభవారు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.



గుంటూరులో మునిసిపల్ ట్రావెలర్స్ బంగాళాకు రాష్ట్ర హోమ్‌మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం మునిసిపల్ చెయిర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్యను కూడా చిత్రంలో చూడవచ్చు

మార్కాపురం తాలూకాలో పశువులకు ముసురువ్యాధి

నివారణకై అధికారుల కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జనవరి 9— కర్నూలు జిల్లాలో నిన్న గ్రామాలలో ఎవరి పశువులకు మార్కాపురం తాలూకా బొమ్మలాపురం, పాలకవరం, గంగుపల్లి తండా ప్రాంతీయ పశువైద్యశాలా కారి నివిధ పల్లి, తోకపల్లి, వీరభద్రాపురం మొదలయిన గ్రామాలను సందర్శించారు.

అనేక గ్రామాలలో పశువులలో ముసురు (పొదుగు) వ్యాధి సోకి లక్షలాది బరిడువేసే అనేక పశువులు మరణించాయి.

వ్యాధి ఇంకా తీవ్రంగానే వున్నది.

మూడు సంవత్సరాల నుంచి అధికారుల దృష్టికి ఈ వ్యాధి వచ్చినా, తగిన నిరోధక చర్యలను తీసుకోలేకున్నారు.

శ్రీ జంకె రామిరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంగారి దృష్టికి ఈ దుస్థితిని తెచ్చారు.

అయితే, పశ్చిమ కర్నూలు తీసుకొని పశు సంపద్ని పూర్తిగా అరికట్టలేకపోతున్నారని తెలుస్తున్నది.

మార్కాపురం వద్ద లారీ ప్రమాదం

రెండు ఎడ్లు మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జనవరి 9—ఇక్కడకు సమీపాన 17 మైళ్ళ దూరాన మద్దిలకల-సాలికవరం గ్రామాలకుమధ్య గుంటూరు-కర్నూలు రోడుమీద ఎదన లేదే తెల్లవారుఝామున లారీడ్రైవరొకరికి చెందిన రైతు ఏనుదాతకై ఇండికోపాటు మరొక ఇండికి కట్టకొని తోలుకొని వెళుతుండగా, లారీ వచ్చి గుద్దుకోగా రెండుబండు తునాతునకలయాయి.

తోడిద్దులు అక్కడికక్కడే మరణించాయి.

బాటిని తోలిన రైతు పడుముల పిరిగి కొనప్రాణంతో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు, అతని పరిస్థితి ప్రమాదంగా ఉన్నది.

లారీ డ్రైవరు ఇండికి పడిన వారికి ఆయాడు.

కేరళ ఎం.ఎల్.ఏ. మార్క్సిస్టుపార్టీ నుంచి బహిష్కరణ

తిరువేంద్రం, జనవరి 9— కొట్టాయం నియోజకవర్గం నుంచి కేరళ అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ ఎం. కె. జార్జి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నుంచి బహిష్కరించారు.

ఈ విషయాన్ని పార్టీ కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

శ్రీ ఎం. కె. జార్జి ఇటీవల మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన అచ్యుతమేనన్ మంత్రివర్గాన్ని బాహాటంగా సమర్థించారు.

శ్రీ జార్జి బహిష్కరణతో అసెంబ్లీలో మార్క్సిస్టుపార్టీ బలం 49 కు తగ్గింది.

"గాంధిగారి దేశంలో అస్పృశ్యత పోయిందా?"

రేవేంద్రపాడులో కోట పున్నయ్య ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గుంటూరు, జనవరి 9—

"గాంధీగారు పుట్టిన ఈ దేశంలో, ఆయన శతజయంత్యుత్సవాలను జరుపుకొంటున్న ఈ దేశంలో శతాబ్దాల నుంచి వున్న అస్పృశ్యత పూర్తిగా పోయిందా? అంటరాని వారిగానే పదికోట్లమంది ఇంకా ఎందుకు మిగిలిపోయి వున్నారు?" అని మొన్న రేవేంద్రపాడు బహిరంగ సభలో రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య ప్రశ్నించారు.

రేవేంద్రపాడు హరిజనవాడలో గాంధీజీ శతజయంత్యుత్సవం సందర్భంగా హరిజనులకై నిర్మించిన రేడియో రికార్డింగ్ రూమును రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తూ, "హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులవారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషిసంధనవలెనుందా పాటు పడుతున్నది. ప్రభుత్వానికి మీ సహకారాన్ని సహకారాలను అందించండి" అని విజ్ఞప్తి చేశారు.

తొలుత సంఘాయతీ సర్పంచ్ శ్రీ జలసరి ఆదెయ్య శ్రీ వెంగళరావును సభ్యులను స్వాగతాన్ని పలికారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ పుతుంబాక శ్రీరాములు సంఘాయతీలను చేపట్టిన అభ్యుదయ కార్యక్రమాలను వివరించి పర్యటనలో సభ్యులను ప్రశంసించారు.

హరిజన వాడకాలు, రాష్ట్రసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య సభకు అధ్యక్షత వహిస్తూ, "ఎక్కడి చూచినా కుల, మత, భాషా, రాష్ట్ర పరిహద్దు మొదలయిన వైషమ్యాలతో, ఈర్ష్యా ద్వేషాలతో దేశం అల్లకల్లోలంగా ఉన్నది. ఏ ఆశయం కోసం గాంధీజీ తన జీవిత సర్వస్వాన్ని ధారపోశారో మనం విస్మరిస్తున్నాం మరచిపోయాం. మనం ఈ సంవత్సరం శత జయంత్యుత్సవాలను జరుపుకొంటున్నాము. దేశంలో దారిద్ర్యం, అవిద్య, అనారోగ్యం పోవాలి" అన్నారు.

"హరిజనులకు మంత్రి పదవులు ఇస్తారేకాని, ఏ సాంఘిక సంక్షేమంవంటి శాఖలో మాత్రం అప్పగిస్తారు" అని ఆయన విమర్శించారు.

దుగ్గిరాల నియోజకవర్గంలో శ్రీ వెంగళరావు సర్వజనసమ్మతి పుతుంబాక శ్రీరాములు, శాసనసభ్యులు శ్రీ ఆవుకు రామిరెడ్డి ఏర్పాటుచేసిన సందర్భంగా ఈ గ్రామం వచ్చారు.

దారిలో అనేక గ్రామాలలో శ్రీ వెంగళరావును అపూర్వమైనవి. పద్మావతమ్మ ఆలయం సమర్పించారు.

పూలమెంటు సభ్యులు శ్రీ మద్దినేని రమణ, శాసనసభ్యులు, గుంటూరు మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య, జనపనందిని సభ్యులు శ్రీ కోట పాంతబన్యం (వర్తకులు) పాల్గొన్నారు.

"నేను మంత్రులుగా వచ్చినది విడిపోవడానికి కాదు. ఏకతాపేత చేయడానికే" అని ఆయన అన్నారు.

తొలుత స్థానికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు.

శ్రీ బండమూడి మల్లయ్య తమ అధ్యక్షోపన్యాసంలో "ప్రకృతి వైపరీత్యం వలన రైతులు దారి పడిపోయారు. అటు అనావృష్టితో ఇటు అతివృష్టితో ప్రతి సంవత్సరం ఏదో రకంగా రైతులు నష్టపోతూనే వున్నారు. ఉదాహరణకు 1000 పైగా పెంచుకుని పెట్టారు. ప్రభుత్వం శిస్తు రెమిషన్ ఇచ్చి అన్నివిధాల ఆదుకోవాలి. సహకారాన్ని వాయిదా వేయాలి" అని కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పేడూరి నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, వరద బాధితులందరికి సహాయం పక్షపాతం అందలేదని విమర్శ ఉన్నదని అంటూ, ఏయే విధంగా సహాయ కార్యక్రమాలు జరిగినది వివరించారు.

అమరావతి

మంత్రి శ్రీ వెంగళరావు అమరావతి శ్రీ అమరలింగేశ్వర స్వామిని దర్శించారు.

శాసనసభ్యులు శ్రీ జి. వీర భద్రయ్య, కాటికొండ వందయాతి సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు, పెదమద్దూరు సందయాతి సర్పంచ్ శ్రీ అప్పారావు ధరణికోట సర్పంచ్ శ్రీ లక్ష్మయ్య పెద్దలు అనేకమంది మంత్రివెంట పర్యటనలో పాల్గొన్నారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 9—

నిండి 1 కిలోగ్రాము	460.00
10 గ్రాములు	4.65

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	610.00
పాలకొల్లులో	600.00
అమలాపురంలో	580.00

ధాన్యం (పాతవి)

అక్కుపై 75 కి. గ్రా.	—
వెంబర్లు	—

బియ్యం (పాతవి)

అక్కుపై 100 కి. గ్రా	103.00
వెంబర్లు	130.00

అపరాలు

కందులు	102.00
మినుములు	108.00
పెసలు	96.50
శనగలు	145.00
పేడుశనగకాయ	145.65
పేడుశనగపప్పు	212.50
పేడుశనగనూనె	432.60

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జనవరి 9— శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఫోన్: నెం. (43989

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	78.00	85.00
కప్పి జొన్నలు	64.00	65.00
పచ్చ జొన్నలు	62.00	64.00
వరుసు	500.00	580.00
కందులు	115.00	120.00
దిన్న కందులు	—	—
ఎర్ర కందులు (దిన్నవి)	100.00	105.00
పెసలు	103.00	105.00
మినుములు	104.00	105.00
శనగలు	140.00	145.00
ఉలవలు	48.00	51.00
బెల్లం	48.00	75.00
నల్లలు	63.00	70.00
తీదులు	53.00	55.00
మొక్క జొన్నలు	65.00	66.00
మిరపకాయలు	350.00	480.00
చింతపండు	135.00	175.00
ఉల్లిగడ్డలు	65.00	78.00
గోధుమలు	120.00	145.00
ఎర్రగోధుమలు	—	—
తునుములు	168.00	170.00
నువ్వులు	250.00	315.00
ఇలాచిపలుకులు (పెద్దవి)	224.00	225.00
ఆముదాలు	133.00	135.00
ఇత్తిన గింజలు	—	—
పెద్ద కందిపప్పు	154.00	158.00
దిన్న కందిపప్పు	136.00	138.00
పెసరపప్పు	130.00	132.00
మినపపప్పు	138.00	141.00
శనగపప్పు	150.00	155.00
పేడుశనగపప్పు	124.00	126.00
ధనియాలు	150.00	195.00
ఇలాకాయ	126.00	132.00

కె.ఇ. ముల్లర్ - "ఎ జర్నీ థ్రూ ఇండియా"

పెయింటింగులు వాటర్ కలర్స్, డ్రాయింగ్స్ 11-1-1970 వరకు ప్రతిరోజు ఉ॥ గం. 10-00 నుండి సా॥ గం. 8-30 వరకు

కళా భవన్, సైఫాబాద్, హైదరాబాద్ వద్ద

ప్రదర్శింపబడును. • ప్రవేశము ఉచితము.

లలిత్‌కళా అకాడెమిచే నిర్వహింపబడుతుంది. ఆర్మన్ దెమ్యూటిక్ రిపబ్లిక్ ట్రేడ్, రిఫరెంపేషన్ సహకారముతో మినిస్టరీ ఆఫ్ ఎడ్యుకేషన్ & యూత్ సర్వీసుచే సహాయము చేయబడినది. davp 69/481

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

మూసీరాబాద్ — హైదరాబాద్

టెండరు నోటీసు

31-3-71 వరకు విజయవాడ బస్‌స్టాండ్ వద్ద బుకింగు స్థలాలు కడుపుకొనుటకు సీలుపేసిన టెండర్లు విజ్ఞప్తి పారములు కోరబడుచున్నవి. టెండరు ఫారములకు టెండరు ఒకటికి రు 5/-లు చెల్లించి డివిజనల్ కంట్రోలర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, కృష్ణాడివిజన్, విజయవాడవారి నుండి పొందవచ్చును. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారము డివిజనల్ కంట్రోలర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, కృష్ణా డివిజన్, విజయవాడ వారికి 15-1-1970 తేదీ మధ్యాహ్నం గం. 12-00 లోపు చేరాలి. తిరిగి అదేరోజు అన్నటికి హాజరైనా టెండరుదారు లేదా వారి ప్రతినిధులు సమక్షములో టెండర్లు తెరువబడును.

జనరల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంకేతిక విద్యాశాఖ

నోటిఫికేషన్.

I (1) మెకానికల్ ఇంజనీరింగ్ మరియు (2) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లలో గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్ లో కెమిషియన్స్‌గా నియమించుటకు గాను జనవరి 1970 నుండి ప్రారంభమగు 4 సంవత్సరముల పార్టుటైమ్ డిప్లొమా కోర్సులలో మొదటి సంవత్సరంలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. కోర్సులో చేర్చుకొను అభ్యర్థుల సంఖ్య. 40.

II. అర్హతలు

i వెటివిటి :- దిగువ తెలియపర్చబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు యీ కోర్సులలో ప్రవేశముకొరకు దరఖాస్తు చేయుటకు అర్హులు.

(ఎ) తెలంగాణా ప్రాంతమునకు చెందిన అభ్యర్థులు:- రెవిన్యూ అధికారులచే యివ్వబడిన డొమిసైల్ సర్టిఫికేట్ యొక్క అటెస్టెడ్ కాపీ ఒకటి దాఖలు చేయాలి

(బి.) ఆంధ్ర ఆఫీసర్సు లేదా హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాలలో వుండిపోయిన ఆంధ్ర ఆఫీసర్సు యొక్క కుమారులు, కుమార్తెలు. అటువంటి అభ్యర్థులు తాము ఇంట గానీ గానీ వుండుచున్నట్లుగా ఆపాయింటింగ్ అధికారులచే సర్టిఫికేట్ తీసుకొని దాఖలు చేయాలి. ఈ తరగతికి చెందిన ప్రవేశములు. మొత్తము లభించు సీట్లలో 3 శాతమునకు మించి వుండవు.

(సి.) ఆంధ్ర నాన్ ఆఫీషియర్స్ లేదా 1-11-1956 తర్వాత వారికి వాడుగా హైదరాబాద్ నగరమునకు కదిలి వెళ్ళి శాశ్వతముగా నివాస మేర్పరుచుకొన్న నాన్ ఆఫీసర్స్ కుమారులు, కుమార్తెలు, అటువంటి అభ్యర్థులు దానిని దృవ పరచునూ హైదరాబాద్ నగర యం. యల్. ఎ. లేదా యం. యల్. సి గారు యిచ్చిన సర్టిఫికెట్లు దాఖలు చేయాలి అటువంటి అభ్యర్థులకు ప్రవేశములు. మొత్తము లభించు సీట్లలో 1½ శాతమునకు పరిమితి చేయబడినది.

(డి) కేంద్ర ప్రభుత్వ అధికారులు లేదా హైదరాబాద్ నగరములో స్థావర మేర్పరుచుకున్న కేంద్ర ప్రభుత్వ అధికారుల కుమారులు, కుమార్తెలు, దీనిని దృవ పరచుచూ యిచ్చిన సర్టిఫికేట్ దరఖాస్తుతో జతచేయాలి. ఈ తరగతికి చెందిన ప్రవేశములు మొత్తము లభించు సీట్లలో 3 శాతమునకు మించి వుండవు. కారీకర్ యమగల వ్యక్తులు, డిపెన్డ్ సర్వంటర్, ఎక్స్ సర్వీస్‌మెన్ మరియు అర్మీడ్ సర్వీసెస్ యొక్క వీధుల కొరకు కూడా రిజర్వేషను వుండబడును.

ii వయస్సు మరియు అర్హతలు :

ఎటువంటి వయోపరిమితి లేదు తగినస్థాయి విద్యతగల గిరిని ఇంజనీరింగ్ పట్టుకలిగి ప్రత్యేకంగా నిమగ్నమైవున్న అభ్యర్థులు (వ్రాత మరియు అనుభవము తెలియజేసే ఒరిజినల్ సర్టిఫికేట్లు దరఖాస్తుతో పాటు దాఖలు చేయాలి.) మరియు తగిన ఇంటర్ అసెస్మెంట్ బ్యాక్ గ్రౌండ్ గలిగిన అభ్యర్థులు ప్రవేశమునకు దరఖాస్తు చేయుటకు అర్హులు ఏదో ఎమైనా లెక్కలు ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీలలో ప్రవేశపు పరీక్ష మరియు తత్సమాన ఉన్నత ఓపెన్ పెట్టుబడి పెట్టగలము.

iii ఇతర అర్హతలు మామూలుగానే వుండి పై కోర్సులలో ప్రవేశము నకు దరఖాస్తు చేయుటకు స్త్రీ అభ్యర్థినులు కూడా అర్హులు.

III దరఖాస్తులు : విస్తృత దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్ వారి నుండి పొందవచ్చును. ప్రతి దరఖాస్తు ఫారం ఖరీదు ఒక రూపాయి. ప్రిన్సిపాల్ ఆఫీసుయొక్క కౌంటరు నందుగాని లేదా ఏ ప్రిన్సిపాల్ నుండి దరఖాస్తు ఫారము పొందదలచుకుంటే ఆ ప్రిన్సిపాల్ పేర క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు తీసుకొని పంపినచో పొందవచ్చును దరఖాస్తు ఫారము కొనుక్కు చేయు ప్రతి దరఖాస్తుతో పాటు స్వంత చిరునామా కలిగి 0.65 పి పోస్టేజీ స్టాంపులు అంటించిన 23 × 10 సెం. మీ సైజుగల కవరు జతపర్చాలి

IV ఫీజు : ట్యూషన్ ఫీజు వసూలు చేయబడదు పెంకు చేయబడిన కొద్ది మంది అభ్యర్థులు నెలకు రు. 20/-లు చెల్లించవలసి వుండు దుర్గు

V ప్రవేశ పరీక్ష : పెంకవను కొరకు దిగువ తెలియపర్చబడిన సబ్జెక్టులలో ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్ వారు తెలియపర్చబడిన తేదీలలో కామన్ ప్రవేశ పరీక్ష గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్‌లో జరుగును లెక్కలు (అల్జిబ్రా, జ్యామెట్రీ, ట్రిగనామెట్రీ, ఫిజిక్స్, హీట్ ఎలక్ట్రిసిటీ మరియు మాగ్నిటిజం), కెమిస్ట్రీ (నాన్ మెటల్స్ మరియు మెటల్స్)

VI. సెలక్షన్స్ :

ప్రవేశ పరీక్షలో ప్రతి సబ్జెక్టులకు 30 శాతము తక్కువ కాకుండా మార్కులు పొందిన అభ్యర్థులు మిగిలిన ఎంట్రెన్స్ పెంకు కొరకుమును ప్రవేశ పరీక్ష నిర్వహించిన పిదప గవర్నమెంటు పాలిటెక్నిక్ హైదరాబాద్ వారు ఒకటి ఓపెన్ ఒకటి జరుపబడును. ఓపెన్ -దుగు తేదీలు ప్రిన్సిపాల్ గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్ వారిచే అభ్యర్థులకు తెలియపర్చబడును.

VII పూర్తిచేయబడిన దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్‌వారికి తమకొను అలరు తేది 20.1.1970 అయి వున్నది. విస్తృత ఫారములో లేని ఇతర దరఖాస్తు ఫారములు, గడువు తేదీ తర్వాత వచ్చు దరఖాస్తు ఫారములు పూర్తిగా విరాకరించ బడును.

డైరెక్టర్,
సాంకేతిక విద్యాశాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

హైదరగూడ,
హైదరాబాద్.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 2

Applications are invited for undermentioned posts. Age as on 1.1.70 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 188, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and to repatriates from Burma and Ceylon who migrated on or after the 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 9th February, 1970 (23rd February, 1970 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1, 2 and 4 temporary but likely to be made permanent. Posts at S. Nos. 5 and 6 temporary but likely to continue indefinitely. Post at S. No. 3 temporary.

One post at S. No. 1 reserved for Scheduled Castes candidates. Posts at S. Nos. 3 and 5 reserved for Scheduled Tribes candidates. If suitable candidates from the reserved communities are not available, all the above posts are to be treated as unreserved. Five existing and one anticipated posts at S. No. 4 reserved for Scheduled Castes candidates. Two existing and one anticipated posts at S. No. 4 reserved for Scheduled Tribes candidates.

1. Two Development Officers, Ministry of Steel & Heavy Engineering. Pay Rs. 700—40—1100—50/2—1150—EB—50—1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) Degree of a recognised university/institute in Mechanical/Electrical/Metallurgical Engineering or equivalent. (ii) About five years' practical experience connected with the manufacture or development problems or equivalent experience in a department of Government of India/State Government/Public Undertaking dealing with planning, development/production problems of engineering/metallurgical industry.

2. Seven Senior Scientific Officers, Grade II, Services Selection Boards, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least second class Master's degree in Psychology of a recognised university or equivalent. (ii) About two years' research or teaching or selection of personnel experience in Psychology.

3. One Youth Organiser (Female), Directorate of Extension, Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Agriculture). Pay Rs 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential (i) Degree of a recognised university. (ii) About two years' field experience of working as Social Education Organiser (Women) in a Community Development Block. (iii) Experience of working as Instructress at one of the Gramsevikas Training Centres or Social Educational Organiser's Training Centres.

4. Twenty-six (Sixteen Existing and Ten Anticipated) Assistant Meteorologists, India Meteorological Department. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Second class M.Sc. degree in any of the following subjects: Meteorology, Physics, Statistics, Mathematics, Applied Physics, Geophysics. (Candidates with Geophysics should have specialised in one of the following: Meteorology, Oceanography, Hydrology, Geomagnetism, Seismology). OR Second class M.Sc. degree in Agriculture OR Second class M.Sc. degree in Physics with specialization in Radio Physics or Electronics or Telecommunications OR Second class degree in Engineering (Mechanical, Electrical or Telecommunications) or equivalent qualifications.

5. One Deputy Director, National Institute of Communicable Diseases, Delhi, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Pay Rs. 1300—60—1600. Age 50 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate qualification in Biochemistry, Or Doctorate in Biochemistry. (iii) Twelve years' standing in the profession with extensive teaching/research experience in Biochemistry.

6. One Senior Lecturer in Nursing Education, College of Nursing, New Delhi, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Pay Rs. 400—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Nursing of a recognised university or equivalent. (ii) Registered Nurse and Midwife (iii) About eight years' experience in nursing including about five years' teaching experience.

INDIAN FOREST SERVICE (RELEASED EMERGENCY COMMISSIONED/SHORT SERVICE COMMISSIONED OFFICERS) EXAMINATION, 1970

The Union Public Service Commission will hold at Allahabad, Bangalore, Bhopal, Bombay, Calcutta, Cuttack, Delhi, Hyderabad, Jaipur, Madras, Nagpur, Patiala, Patna, Shillong and Trivandrum a competitive examination on 28th July, 1970, for selection of "Released" Emergency Commissioned Officers/Short Service Commissioned Officers commissioned in the Armed Forces after 1st November, 1962, for appointment to the Indian Forest Service. Age: Below 24 years on 1st July of the year of joining pre-Commission training or getting the Commission where there was only post-Commission training); relaxable in favour of Scheduled Castes, Scheduled Tribes and certain other categories. Qualifications Bachelor's degree with at least one of the subjects, namely, Botany, Chemistry, Geology, Physics and Zoology or a Bachelor's degree in Agriculture, or in Engineering of a recognised university or certain other qualifications recognised for

క్రీడాభిరామం

అంతర్జాతీయపు హాకీ టోర్నమెంట్

హాలెండ్ జట్టుపై ఇండియా విజయం

కొలంబో, జనవరి 9—

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులో ఇండియా లైట్‌బ్లూస్ జట్టు స్కోరు 1-0 తో హాలెండ్‌పై విజయం సాధించింది.

మరొక మ్యాచ్‌లో బెల్జియం జట్టు అర్జెంటైనా స్కోరు 1.0తో ఓడించింది విజయానికి కారణమైన ఒక్క గోలును బెల్జియం జట్టు మొదటి అర్ధభాగంలోనే సాధించింది.

మంచి పార్శ్వర్తి క్రీడాకారుడు - వెంటర్ పార్శ్వర్తి పోరి గిర్స్‌లాల్ బెల్జియం జట్టు ఇంకా హెచ్చు ఆధిక్యం సాధించ వలసి వుంది. అయితే షాట్స్‌కొట్టడంలో వారు కొంత వెనుకంజ వేశారని చెప్పారు

బుధవారంనాడు జరిగిన మ్యాచ్‌లో జపాన్, ఇండియా (డార్క్ బ్లూ) జట్టును 1.0తో ఓడించింది ఎల్చిన ఆర్మీ. ఇటీవలి మధ్య జరిగిన అన్ని కిరణ్లను పోటీలో ఆర్మీ తక్కువ స్కోరుతోనే (1.0) విజయం సాధించగలిగింది ఈ మ్యాచ్‌లో ఇండియావారి ఎల్చిన ఆర్మీకూడా 12 పెనాల్టీ కార్నర్లు కొట్టవలసిన స్థితి ఏర్పరిచింది ఇటీవలి ఇటలీలో చెందిన అలెగ్జాండ్రియా, ఇట 11 నిమిషంలో గోలు కొట్టడానికి రెండోసారి అవకాశం కల్పించినా సమంకాలేదు

అనంతరం మరికొద్ది నిమిషాలకే అదు గడాల దూరంనుంచి ఎల్చిన ఆర్మీ గోలు కొట్టగల్గింది.

అఖిల భారత హార్డ్‌కోర్ట్ టెన్నిస్ టోర్నమెంట్

క్వార్టర్ ఫైనల్స్‌కు మెట్టివెల్లి చేరిక

విశాఖపట్నం, జనవరి 9— ఇక్కడ వెంకటరీ క్లబ్బు మైదానంలో జరుగుతున్న అఖిల భారత హార్డ్‌కోర్టు టెన్నిస్ టోర్నమెంటులో సోవియెట్ క్రీడాకారుడు అలెగ్జాండర్ మెట్టివెల్లి నిన్న స్కోరు 6.8 6.7, 6.2తో ధీరికి చెందిన బంగాలీ సింగ్‌పై గెలుపు సాధించి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు.

మెట్టివెల్లి అత్యద్భుతంగా పుంజుకుని మామూలుగానే ఆడాడు. 85 నిమిషాలపాటు సాగిన మొదటి సెట్టులో బంగాలీ తీవ్రతరగతిన స్కోరు వారిచేతగలిగాయి. మెట్టివెల్లి నిర్విరామం నిలకడగా ఎదుర్కొని అయిన 8.6 స్కోరుతో నెగ్గాడు.

రెండవసెట్టులో జరిగిన దాదాపు గేమ్స్‌లో మెట్టివెల్లి ఉత్సాహంగానే ఆడాడు 40 నిమిషాలపాటు సాగిన ఈ సెట్టులో అయిన విజయం పొందాడు మూడవ సెట్టులో మెట్టివెల్లి ఆధిక్యం ఎన్నిసార్లు మారింది. ఇరువైపు నిమిషాలలో గేలు పుంజుకుని ఇండియా అయింది.

పరిణామం: పురుషుల సింగిల్స్ (మూడవరౌండ్):

అనంద అమృతరాజ్, స్కోరు 9.7, 6.3తో మెనన్ (హాలెండ్). ప్రేమజిత్‌లాల్ స్కోరు 6.0, 6.2 తో మధుమూనవను. మెట్టివెల్లి (రష్యా) స్కోరు 6.8, 9.7, 6.2 తో బంగాలీసింగ్‌ను. ఎన్. ఎ. మిశ్రా 6.1, 6.2తో అహమాలిని. జమదిన్‌ముల్లా 6.0, 6.4 తో గౌరవ మిశ్రాను. గుల్యాన్ (హంగరీ) 5.0, 6.1 తో బియర్‌డెల్మీ (హాలెండ్)ను ఓడించారు

ఆకాశవాణిచే ప్రత్యక్ష వ్యాఖ్యానం

(10, 11 తేదీలలో ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ఈ మ్యాచ్‌పై ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ప్రసారం చేస్తుంది.

మొదటి క్రికెట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయం

దక్షిణాఫ్రికా పర్యటనలో

(పెర్త్, (దక్షిణ ఆఫ్రికా) జనవరి 9— ఇక్కడ ఆస్ట్రేలియా, ఉత్తర (టాన్స్‌వాల్ జట్టులను మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా నిన్న ఎది నికి లేదాతో విజయం పొందినది.

స్కోరు:

ఉత్తర (టాన్స్‌వాల్ మొదటి ఇన్నింగ్స్ 169 రెండవ ఇన్నింగ్స్ 112

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్స్ రెండు వికెట్లకు 241 డిక్లే. రెండవ ఇన్నింగ్స్: వికెట్లు నష్టం లేకుండా ఇరవై ఎనుగులు.

గుడివాడ ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

రంగరాయ వైద్య కళాశాలచే డబుల్స్ టైటిల్ కైవసం

గుడివాడ, జనవరి 9— ఇక్కడ మొన్న జరిగిన జాతీయ ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కాకినాడ రంగరాయ వైద్య కళాశాల డబుల్స్ టైటిల్ గెల్చుకొన్నది. సింగిల్స్ క్రీడాకారుడు కళాదాస్ విలపట్టుకున్నాడు.

ఈ టోర్నమెంటులో ఆంధ్రలో వివిధ ప్రాంతాల నుంచి 16 జట్లు పాల్గొన్నాయి

రంగరాయ మెడికల్ కాలేజీకి చెందిన వై. రామకృష్ణ (ఎనాల్), వాసుదేవరెడ్డి ఫైనల్స్‌లో కళాదాస్, వాసుదేవ (అగ్నేయ రైల్వే)ను ఓడించారు.

సింగిల్స్ ఫైనల్స్‌లో కళాదాస్ రమణరావుపై గెలుపొందాడు

గుడివాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. నారాయణ బహుమతి ప్రదానం గావించారు.

అసిస్టెంటింగ్ పెక్షకులు శ్రీ పి. పాపారావు వందన సమర్పణ చేశారు.

చీరాలలో బాల్ బాడ్మింటన్ పోటీలు వాయిదా

చీరాల, జనవరి 9—చీరాలలో 12.1.70 తేదీలందు 13.1.70 వరకు జరుగవలసిన శ్రీ ఎడె పురుషోత్తమయ్య మెమోరియల్ ఆంధ్రా రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు అనివార్య కారణాల వలన వాయిదా పడినట్లు అధ్యక్షులు శ్రీ వి. నాగేశ్వరరావు తెలియజేస్తున్నారు.

కడెం ఆయకట్టు పూర్తిగా సాగుబడి

పొలాలను, రెగ్యులేటర్‌ను మరమ్మత్తు చేయాలని కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జనవరి 9—

కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్తు అధ్యక్షులు, చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులు, అనధికారులతో కలసి మొన్న కడెం ఆనకట్టను సందర్శించారు.

ఆనకట్ట ఎత్తును ఎలా పెంచేదీనును ఎరిగించి మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు

ఈ సీజనులో ఆనకట్టకింద 81 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. ఆదికాలపు మంత్రికి తెలిపారు

కాలువల ద్వారా హెడ్‌వర్క్స్‌ను పటిష్టపరిచే తర్వాత కేంద్రమంత్రి దాని స్టోరేజిని 200 నుంచి 800 మ్యాక్సిమం హెచ్చించే విధి ఖర్చు 16 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పథకాన్ని సూచించారు.

అనంతరం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జి. నారాయణరెడ్డి, కాసిపేట ఎమ్మెల్యే శ్రీ వి. నరసారెడ్డి అధ్యక్షతపై మంత్రి సూచన చేస్తూ, 65 వేల ఎకరాల పూర్తి ఆయకట్టుకు నీరు చేరే విధి ఖర్చు రు. 50 లక్షల వ్యయంతో తవ్వడం అవసరమని కోరారు. రెగ్యులేటరును మార్పు చేయాలని పేర్కొన్నారు.

కాల్వల పొడవునా కాలనీలు ఏర్పరించే విధి ఖర్చు డాక్టర్ రావు కాసేపూ, పర్మాణి పెబుద్ధి కాల్వను కూడా సందర్శించారు.

(8 వ కాలం తరువాయి)

దుష్ప్రచారం ఎత్తుకుంటూ వార్షికంగా కొట్ట రూపాయలు ఖర్చు చేయాలని చేయాలని మోటారువాహనాల ఎన్ని పనూళ్ళమంచి కార్పొరేషన్‌కు తగినంత కాలం ఇవ్వాలని బడ్జెట్ ప్రతిపాదనలో కోరాం. ఈ పన్ను కింద రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నగరంలో దాదాపు కోటి రూపాయలు వసూలు చేస్తున్నట్లు శ్రీ అలీ అందన పేర్కొన్నారు.

కార్పొరేషన్ ఆదాయాలను అధికం చేసే విధి ఖర్చు వార్షికంగా దాదాపు రెండు లక్షల 50 వేల లాభం అర్థించగలం. అదు నిక పేరిమా ఫీయేటలను పరిరక్షించే రూపాయల వ్యయంతో నిర్మించాలని స్థాయి సంఘం సూచించినట్లు అయన పేర్కొనారు.

ప్రొఫెసర్ ఎం. ఎస్. దొరైస్వామి మృతి

ఉస్మానియా యూనివర్శిటీ మాజీ ఉపాధ్యక్షుడు

హైదరాబాద్, జనవరి 9— ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు ప్రొఫెసర్ ఎం. ఎస్. దొరైస్వామి నిన్న మధ్యాహ్నం ఇక్కడి హృద్రోగంతో మృతిచెందారు. అయిన వయస్సు 67.

ఉస్మానియా యూనివర్శిటీలో దాదాపు మూడ్నాలుగు సంవత్సరాలు అధ్యాపకవృత్తిలో వున్న తర్వాత అయిన సంవత్సరంపైగా ఉపాధ్యక్షుడ పదవిని నిర్వహించారు. అనంతరం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొఫెసర్ దొరైస్వామి రెండు సంవత్సరాలు కృషి చేశారు.

శ్రీ దొరైస్వామి మృతివల్ల గౌరవ సూచకంగా నిన్నమధ్యాహ్నం ఉస్మానియా యూనివర్శిటీ కార్యాలయాలు, నగరంలోని అనుబంధ కళాశాలలు మూసివేశారు.

విజయవాడ, జనవరి 9— విజయవాడ రెవిన్యూకు చెందిన డిప్యూటీ చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పులి రామమూర్తి మొన్న ఇక్కడ మరణించారు. అయిన వయస్సు 61 అయిన మృతివల్ల ఇరువురు పిల్లలు ఎదుపుడు బంధుమిత్రులు విదారవాగారంలో మునిగిపోయారు.

శ్రీరామమూర్తి చిత్తశుద్ధితో విధి నిర్వహణలో గణికి కెక్కాడు

గందరగోళ స్థితిలో హైదరాబాద్ కార్పొరేషన్ వాయిదా

బడ్జెట్ ప్రతిపాదనల సందర్భంగా

హైదరాబాద్, జనవరి 9— నిన్న మధ్యాహ్నం జరుగవలసిన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం చివరివరకు వాయిదా వేయబడింది

1970-71 ఆర్థిక సంవత్సరం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించడానికి ఈ సమావేశం ఏర్పాటుచేశారు.

స్థాయీ సంఘం అధ్యక్షులు శ్రీ రహమత్ అలీ బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించినప్పుడు ఒక కౌన్సిలర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీస్తూ, ఈ నెల 16న తెలంగాణ సకలజనుల "పోరాట దినం" జరుపుకొనవలసిందిగా మరుసటి రోజుమంది ఎగ్జిబిషన్ యాత్రాకొల్పడం నిర్వహించడ తలపెట్టారు ఎరవన తెలిపారు. పెద్దఇతర కౌన్సిలర్లు ఆయనకు సమర్థించారు దీనితో 15 నిమిషాలపాటు గందరగోళం వ్యాపించింది. (గందరగోళ పరిస్థితులను మేయర్ సమర్థించారు.

మేయర్ సభను వాయిదా వేసిన తర్వాత కూడా కొందరు కౌన్సిలర్లు, శ్రీ టి. గోవింద సింగ్ అధ్యక్షతన సభ్యుల సమావేశం కొనసాగించడానికి యత్నించారు అయితే కొరం లేదని గ్రహించి శ్రీ గోవిందసింగ్ సభను 'వాయిదా' వేశారు.

అంతకు ముందు శ్రీ రహమత్ అలీ బడ్జెట్ కింద 61 లక్షల రూపాయల నికి సమావేశ (క్యాలెండర్) బడ్జెట్టును సమర్పించారు.

నగరంలో అదికమవుతున్న అవసరాల

(మిగతా 4 వ కాలంలో)





Printed and Published by K. L. N. Prasad at AndhraPrinters Ltd., Vijayaw[illegible]-2. Editor: Narla Venkateswara Rao.